www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 7?3 | ఆదివారం | 05, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## ప్రీమియర్ ఎక్స్‌క్లూజివ్ పరిశ్రమలో పేలుడు

- ఒకరి మృతి..మరొకరి పరిస్థితి విషమం
- మృతుడు బచ్చన్నపేటకు చెందిన కనకయ్యగా గుర్తింపు
- ఘటనాస్థలిని సందర్శించిన విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట,జనవరి4(వార్త వేదిక సూర్య): యాదగిరిగుట్ట మండలంలోని ఓ పరిశ్రమలో పేలుడు సంభవించి ఒకరు మృతి చెందారు. పెద్దకందుకూరులోని ప్రీమియర్ ఎక్స్‌క్లూజివ్ పరిశ్రమలో ఈ పేలుడు చోటుచేసుకుంది. ఈ ఘటనలో జనగామ మిగతా 2లో..





## వ్యవసాయ భూములకే

# రైతుభరోసా..

- 2వేలు పెంచుతూ... ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయం
- భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా సాయం
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం
- వ్యవసాయేతర భూములకు భరోసా లేదని స్పష్టీకరణ
- జనవరి 26 నుంచి పథకాల అమలుకు నిర్ణయం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సీఎం రేవంత్

హైదరాబాద్,జనవరి4 (వార్త వేదిక సూర్య): తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవసాయేతర భూములను మినహాయించారు. రాళ్లు, రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భూములు, క్రషర్లు నిర్వహిస్తునన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినేట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్ కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నారు. మిగతా 2లో..

## పోలవరంతో భద్రాచలానికి

# ముప్పు

- ఐఐటి హైదరాబాద్ బృందంతో అధ్యయనం
- బనకచర్లకు అనుమతులు లేవన్న అధికారులు
- అవసరమైతే గోదావరి బోర్డుకు ఫిర్యాదు
- ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ సమీక్ష





హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాల పైనా ఈ బృందం అధ్యయనం చేయనుంది. 2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని.. ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు వివరించారు. తెలంగాణ అభ్యంతరాలను ఏపీ సీఎస్‌కు తెలపాలని, అవసరమైతే గోదావరి బోర్డు, కేంద్ర జలశక్తిశాఖకు మిగతా 2లో..

## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం


- ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన
- తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు
- సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే
- ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి



హైదరాబాద్,జనవరి4(వార్త వేదిక సూర్య): మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. మిగతా 2లో..

## వణికిపోతున్న ఉత్తరాది రాష్ట్రాలు

- దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- ఆలస్యంగా 250 విమానాల రాకపోకలు



న్యూఢిల్లీ, జనవరి 4 (వార్త వేదిక సూర్య): చలి తీవ్రతకు ఉత్తర భారతం వణుకుతోంది. ఢిల్లీ సహా హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, బీహార్ రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. దీంతో దట్టమైన పొగ మంచు కమ్మేసింది. పొగమంచు కారణంగా విమాన, రైలు సర్వీసులకు ఆటంకం ఏర్పడింది. మిగతా 2లో..

## ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీఆర్ఎస్ కుట్రలు

- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,జనవరి4(వార్త వేదిక సూర్య): ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు బిఆర్ఎస్ చేసిందని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరి విషయంలో సిఎం రేవంత్ ఉదారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తానైతే క్షమించే వాడిని కాదన్నారు. రైతు భరోసా పథకం ప్రారంభించడంలో తమ ప్రభుత్వం నిబద్ధత చూపుతుంటే, కేటీఆర్ తన స్థాయిని దిగజార్చి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్నారని మిగతా 2లో..



## ఇకపై ప్రతి సోమవారం ప్రజల నుంచి ఫిర్యాదులు

- బుద్ధభవన్ వేదికగా వినతుల స్వీకరణ
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం

హైదరాబాద్,జనవరి4(వార్త వేదిక సూర్య): ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకు న్నారు. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని రంగనాథ్ సూచించారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే 040-29565758, 040-29560596 నంబర్లను సంప్రదించాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రంగనాథ్ వెల్లడించారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణల పై నేరుగా ప్రజల మిగతా 2లో..

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

- చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలకలో ఓడిపోయాం
- ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీఎంగా మారింది
- సిఎం చేతకాని తనం బయపడుతోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యలు






## కేసీఆర్ దేశాన్ని శాసించే

# రోజులు మళ్ళీ వస్తాయి...

హైదరాబాద్,జనవరి4(వార్త వేదిక సూర్య): కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయని ..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం.. అన్నారు. ఏడాది అయినా కేసీఆర్ జపం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం దివాలా తీసిందని చెప్పే ముఖ్యమంత్రి.. పరిపాలన చేతకాకే మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, మంత్రులకి సత్సంబంధాలు లేవని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింని తప్పుడు ప్రచారం చేశారు.. పదేండ్లలలో నాలుగు లక్షల మిగతా 2లో..

## ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే

### చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి



హైదరాబాద్,జనవరి4(వార్త వేదిక సూర్య): చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. ఇప్పటివరకు రాష్ట్రంలో హెచ్ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, మిగతా 2లో..

## సినిమా టికెట్ ధరలు పెంచక తప్పదు

- సినిమా పరిశ్రమ ఖర్చులు పెరుగుతున్నాయి
- పెంచడం వల్ల జీఎస్టీతో ప్రభుత్వానికి ఆదాయం
- సినిమా రంగానికి రాజకీయం పులమడం సరికాదు
- సమస్యలపై చర్చకు హీరోలు రావాల్సిన పనిలేదు
- గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఏపీ డిప్యూటి సీఎం పవన్

రాజమహేంద్రవరం,జనవరి4(వార్త వేదిక సూర్య): సినిమా టికెట్ ధరలను ప్రభుత్వం ఊరికే పెంచడం లేదని.. దాని వల్ల జీఎస్టీ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అలాగే సినిమా మిగతా 2లో..



## పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి సాయం

- కేంద్రాన్ని కోరిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,జనవరి4(వార్త వేదిక సూర్య): పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అన్ని రాష్ట్రాల వ్యవసాయశాఖ మంత్రులతో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల హాజరయ్యారు. 53,617 మెట్రిక్ టన్నుల సోయా సేకరించినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... వచ్చే ఐదేళ్లలో 4లక్షల మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


# వ్యవసాయ భూములకే రైతుభరోసా..

(మొదటి పేజీ తరువాయి)

అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి




మండలి సుదీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.

# కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయి..

(మొదటి పేజీ తరువాయి)

కోట్లు తాము అప్పులు చేస్తే, ఏడాదిలో లక్ష ముప్పై వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయం అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అయ్యింది తెలంగాణ పరిస్థితని తెలిపారు.

తన మీద ఆరు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కొట్లాడాలని కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరంలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసి కమిటీలు వేసుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో అర గ్యారంటీ అమలు అయ్యిందా అని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ అమలు.. వందశాతం అమలు అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పానని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన చాతనవడం లేదు.. సొతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.

నాలుగు లక్షల పెళ్ళిలు అయ్యాయి గానీ కళ్యాణలక్ష్మీ ఇవ్వలేదని ఆరోపించారు. 7500 రైతుబంధు కాదు.. 75 పైసలు ఇవ్వలేదని తెలిపారు. రైతు ప్రమాణపత్రం కేసీఆర్ హయంలో అడుగలేదు.. రైతుబంధు ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. 12 ధఫాలలో రూ. 80వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులని బదనం చేసే కుట్ర జరుగుతుంది.. రైతులని దొంగలలాగా చిత్రికరించే కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నాడని.. సీఎం అంటే కట్టింగ్ సీఎం అయ్యారని విమర్శించారు.

మరోవైపు.. కాళేశ్వరంని బదనం చేశారు.. మేడిగడ్డకి పర్రె పడడం కాదు.. రేవంత్ రెడ్డి బుర్రకి పర్రె పడ్డదని దుయ్యబట్టారు. కాళేశ్వరం పగుళ్ళు కాంగ్రెస్ కుట్రనేనని తెలిపారు. కోటిన్నర ఎకరాలకి నీళ్ళు ఇవ్వాల్సి వస్తుంది కాబట్టే కాళేశ్వరంని బాగు చేయడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలియకుండానే తెలుగు
# అంతరించే ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)


హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వాహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోఢీకరించి భావితరాలకు అందించాలన్నారు.

డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించు కోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియ కుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనినిస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలని కిషన్ రెడ్డి అన్నారు.

# ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా బచ్చన్నపేటకు చెందిన కనకయ్య అనే కార్మికుడు మృతి చెందాడు. మరో ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మొగిలిపాక ప్రకాష్ పరిస్థితి విషమంగా ఉంది. దీంతో ఆయన్ను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. యాజమాన్యం ఎమర్జెన్సీ సైరన్‌తో కార్మికులను అప్రమత్తం చేసింది. పలువురు క్షతగాత్రులను హైదరాబాద్‌లోని



ప్రైవేటు ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనాస్థలాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరిశీలించారు. ప్రమాదం గురించి పోలీసులను అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం చర్యలు చేపట్టడం లేదని మండిపడ్డారు. గత మూడేళ్ల వ్యవధిలో ఐదుగురు కార్మికులు చనిపోయారని.. కార్మికుల ప్రాణాలు పణంగా పెట్టి కంపెనీలు ధనార్జన చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెయ్యి మంది ఉద్యోగులు ఉన్న కంపెనీలో అంబులెన్స్ కూడా లేదన్నారు. ప్రమాదాల నివారణపై యాజమాన్యంతో చర్చిస్తామని చెప్పారు. ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## సినిమా టికెట్ ధరలు
# పెంచక తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

రంగానికి రాజకీయరంగు పులమవద్దని కోరారు. రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'గేమ్ ఛేంజర్' విడుదల సందర్భంగా రాజమహేంద్రవరంలో 'మెగాపవర్ ఈవెంట్'ను చిత్ర బృందం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పవన్‌కల్యాణ్ పలు అంశాలపై మాట్లాడారు. ముఖ్యంగా టికెట్ ధరల పెంపు విషయంలో నెగెటివ్ ప్రచారం జరుగుతోందని అన్నారు. 'టికెట్ ధరల పెంపు అనేది డిమాండ్ అండ్ సప్లయ్ ఆధారంగా ఉంటుంది. దర్శకుడు శంకర్ తీసిన 'జెంటిల్‌మెన్' మూవీని అప్పట్లో నేను బ్లాక్‌లో టికెట్ కొని చూశాను. అలా టికెట్ కొనడం వల్ల ఆ డబ్బు వేరేవాళ్లకు వెళ్తుంది. ప్రభుత్వం టికెట్ ధరలు పెంచడం వల్ల జీఎస్టీ రూపంలో ఆదాయం వస్తుంది. నా సినిమాలకు టికెట్ ధరలు పెంచలేదు. గత ప్రభుత్వం 'భీమ్లానాయక్' టికెట్ ధరలు పెంచకపోగా, తగ్గించింది. కూటమి ప్రభుత్వానికి సినీ నటులు అందరూ మద్దతు తెలపలేదు. అయినా కూడా మేము ఎవరికీ వ్యతిరేకం కాదు. సినీ పరిశ్రమకు రాజకీయ రంగు పులమడం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదని డిప్యూటి సిఎం అన్నారు. 'టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ అని కాదు. భారతీయ చిత్ర పరిశ్రమ అనేదే మన నినాదం కావాలన్నారు. హాలీవుడ్ పద్ధతులు పాటించకపోయినా 'వుడ్' మాత్రం తీసుకున్నాం. మన జాతి ప్రాముఖ్యతను సినిమాల ద్వారా ప్రపంచానికి చూపించాలి. చిత్ర పరిశ్రమలో క్రమశిక్షణ రావాలి. తెలుగు చలన చిత్ర పరిశ్రమ గురించి మాట్లాడాలంటే సినిమాలు తీసే వాళ్లే మాట్లాడాలి. సినిమాలు తీసే వాళ్లతోనే మేం మాట్లాడుతాం. సినిమా టికెట్ ధరల విషయంలో హీరోలతో పనేంటి నిర్మాతలు రావాలి. లేదా ట్రేడ్ యూనియన్ బాడీలు రావాలి. హీరోలు వచ్చి నమస్కారాలు పెట్టాలనేంత కిందిస్థాయి వ్యక్తులం కాదు. ఎన్టీఆర్ పాటించిన ఔన్నత్యాన్ని మేం కొనసాగిస్తున్నాం. ఆయన రాజకీయాలతో సంబంధం లేకుండా తోటి నటులను గౌరవించేవారు. సినీ పరిశ్రమపై మా కూటమి ప్రభుత్వానికి గౌరవం ఉంది. సీఎం చంద్రబాబు తెలుగు సినీ పరిశ్రమను ఎప్పుడూ ప్రోత్సహిస్తూనే ఉన్నారు. నిజ జీవితంలో జరగని సంఘటనలు సినిమా ప్రపంచంలో స్ఫూర్తినిస్తాయి. సినిమా మంచి, చెడు రెండింటినీ చూపిస్తుంది. ఏది తీసుకోవాలో ప్రేక్షకుల ఇష్టం. కేవలం డబ్బులు సంపాదించడం కాదు.. విలువలు నేర్పించాలి. తెలుగు చలన చిత్ర పరిశ్రమ సమాజాన్ని ఆలోచింపజేసే బాధ్యతతో సినిమాలు తీయాలని సూచించారు. 'ఆంధ్రప్రదేశ్‌లో బలమైన యువత ఉంది. తెలంగాణ ఫిల్మ్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ అయిన దిల్‌రాజుగారికి ఈ సందర్భంగా ఒక సూచన చేస్తున్నా. ఆంధ్రప్రదేశ్‌ను చిన్నచూపు చూడకండి. తెలుగు చిత్ర పరిశ్రమ అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతంగా ఉండాలి. ఇక్కడ యువతలో ఉన్న శక్తిని వినియోగించుకోండి. రాష్ట్రంలో పలు చోట్ల స్టంట్ స్కూల్స్ పెట్టండి. సినీ పరిశ్రమలో ఉన్న నిపుణులతో యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంచండి. దర్శకులు రాజమౌళి, త్రివిక్రమ్‌లాంటి వ్యక్తులను తీసుకొచ్చి స్క్రిప్ట్, స్క్రీన్‌ప్లే తదితర విషయాలపై క్లాస్‌లు తీసుకోమని చెప్పండి. కీరవాణి, తమన్‌లాంటి వాళ్ల ద్వారా సంగీతంపై అవగాహన పెంచండి. స్టూడియోలు పెట్టండి. 24 క్రాఫ్ట్‌లకు సంబంధించిన విషయాలు నేర్పండి. ప్రొడక్షన్ డిజైన్‌కు సంబంధించిన స్కూల్స్ పెట్టండి. నేను టీవీని కూడా ఎప్పుడూ చిన్న చూపులేదు. ఏపీలో పర్యాటకాభివృద్ధికి సహకారం అందించండి' అని పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా తాను ఎంత పెద్ద స్టార్ హీరో అయినా, పొలిటీషియన్ అయినా ఎక్కడినుంచి వచ్చాననే మూలాలు ఎప్పటికీ మర్చిపోనని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

# నాంపల్లి కోర్టుకు హాజరైన అల్లు అర్జున్

## ష్యూరిటీలపై సంతకం చేసిన బన్నీ

**హైదరాబాద్,జనవరి4(వార్త వేదిక సూర్య):** బెయిల్ మంజూరు కావడంతో హీరో అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరయి పూచీకత్తు సమర్పించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో ఏ11గా ఉన్న అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. దీంతో పూచీకత్తు సమర్పించేందుకు, మేజిస్ట్రేట్ ముందు కొన్ని పత్రాలపై సంతకాలు చేసేందుకు అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. రెండు షూరిటీలను, వ్యక్తిగతంగా బాండ్ ను బన్నీ సమర్పించారు. అల్లు అర్జున్ పర్సనల్ మేనేజర్ మరొక షూరిటీ ఇచ్చారు. అల్లు అర్జున్ వెంట ఆయన మావయ్య చంద్రశేఖర్ రెడ్డి, ఉన్నారు. ఇప్పటికే సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా.. ఆయనకు తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈలోపు రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టును అల్లు అర్జున్ ఆశ్రయించారు. ఓవైపు పోలీసుల తరపు న్యాయవాదులు




అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని కోరారు. బన్ని తరపు న్యాయవాదులు మాత్రం బెయిల్ కోసం గట్టిగా వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం చివరకు అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేసింది. దీంతో షూరిటీస్ సమర్పించేందుకు అల్లు అర్జున్ కోర్టుకు చేరుకున్నారు.

ఇప్పటికే సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా.. ఆయనకు తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

# పేకాట స్థావరంపై ఎస్ఓటి పోలీసుల కొరడా

## ఎనిమిది మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

**మొయినాబాద్ జనవరి 04 ( వార్త వేదిక సూర్య):** పేకాట స్థావరంపై ఎస్ఓటి పోలీసులు కొరడా ఎనిమిది మంది పేకాటరాయుళ్లను పక్కా సమాచారంతో ఘటన మొయినాబాద్ లో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలోనే వెంచర్ సమీ పంలోని ఓగదిలో శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో గుడిమల్కాపూర్ కు చెందిన చెంబేటి ఏడుకొండలు, శేరిలింగంపల్లికి చెందిన మల్లె ఏడుకొండలు, కొండాపూర్ కు చెందిన కంచల అంకమ్మ, హిమాయత్ నగర్ కు చెందిన మసిపల్లి మాల్యాద్రి, బండ్లగూడకు చెందిన కంచల మురళి, మొయినాబాద్ కు చెందిన వల్లపు కృష్ణ, జీవీ రమణ, కృష్ణారావు పేకాట ఆడుతున్నారు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పేకాట స్థావరంపై దాడి చేసి ఎనిమిది మందిని పట్టుకుని వారి వద్ద ఉన్న రూ.1,34,900 నగదు, 3 సెట్ల పేక ముక్కలు, ఆరు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు పేకాటరాయుళ్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# పోలవరంతో భద్రాచలానికి ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

లేఖలు రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని తెలిపారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని తెలిపారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు.

# వణికిపోతున్న ఉత్తరాది రాష్ట్రాలు

(మొదటి పేజీ తరువాయి)

దట్టమైన పొగమంచు కారణంగా ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో విజిబిలిజీ జీరోకు పడిపోయింది. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు రాకపోకలు సాగించే దాదాపు 250 విమానాలు ఆలస్యమయ్యాయి. 40 విమానాలను అధికారులు రద్దు చేశారు. మరికొన్నింటిని దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. స్పైస్‌జెట్, ఇండిగో, ఎయిర్ ఇండియా సహా పలు విమానయాన సంస్థలు తమ ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేశాయి. ఇక కోల్‌కతా విమానాశ్రయంలో 40 విమాన సర్వీసులు ఆలస్యం అయ్యాయి. మరో ఐదు విమానాలను రద్దు చేసినట్లు ఫ్లైట్ మానిటరింగ్ ప్లాట్‌ఫాం ఫ్లైట్‌రాడార్ తెలిపింది. చండీగఢ్, అమృత్‌సర్, ఆగ్రా సహా ఉత్తరాదిలోని ఇతర విమానాశ్రయాల్లోనూ ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. ఆయా విమానాశ్రయాల్లో విజిబిలిటీ జీరోగా నమోదైంది. మరోవైపు రైలు సర్వీసులకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రస్తుత సమాచారం ప్రకారం.. వివిధ ప్రాంతాల నుంచి ఢిల్లీకి వచ్చే 50కిపైగా రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. న్యూఢిల్లీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (22436) దాదాపు నాలుగు గంటల కంటే ఎక్కువ ఆలస్యంగా నడుస్తోంది. వారణాసి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 14 గంటలు, మరో న్యూఢిల్లీ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఎనిమిది గంటల 17 నిమిషాలు, ఆనంద్ విహార్ టెర్మినల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఏడు గంటలకు పైగా ఆలస్యంగా నడుస్తోంది. దట్టమైన పొగమంచు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, లక్నో, ఆగ్రా, కర్నాల్, ఘజియాబాద్, అమృత్‌సర్, జైపూర్ సహా ఇతర ప్రాంతాల్లోని ప్రధాన నగరాల్లో దృశ్యమానత దారుణంగా పడిపోయింది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పలు చోట్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.

# ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీఆర్ఎస్ కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సౌమ్యంగా వ్యవహరిస్తున్నారని, ఆ స్థానంలో తాను ఉంటే వారిని క్షమించేవాడిని కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయ వ్యవస్థలో బీఆర్ఎస్ కుట్రలు జరిగినట్లు కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలను కూలగొట్టి, అధికారాన్ని సుస్థిరం చేసుకోవడంలో బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్ అమలు చేసినట్లు ఆరోపించారు. తన ప్రభుత్వానికి పచ్చ జెండా చూపిన ప్రజలు ఇప్పుడు ఆ కుట్రలపై ప్రశ్నిస్తారని రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సంచలన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్ పై చేసిన ఈ ఆరోపణలకు ప్రతిస్పందన ఎలా ఉంటుందనేది చూడాల్సి ఉంది. తెలంగాణ రాజకీయాల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రంలో తమ ప్రభుత్వం కక్షసాధింపుల రాజకీయాలకు దూరంగా ఉంటుందని స్పష్టం చేశారు. కానీ గతంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పక్షపాత చర్యలకు పాల్పడి, ప్రతిపక్షాలను పూర్తిగా క్షీణింపజేసే కుట్రలకు తెరతీసిందని ఆరోపించారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను ప్రలోభాలపాలుచేసి తమ పార్టీలోకి చేరుస్తూ ప్రజాస్వామ్య విలువలను తుంగతీసిందని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారని, వారికి ప్రజలు సమాధానం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న కాలంలో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్‌తోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి జైలు పాలవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ఫ్లూ లక్షణాలు ఉంటే
# మాస్క్ ధరించాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.

# పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి సాయం

(మొదటి పేజీ తరువాయి)

ఎకరాల్లో ఆయిల్ పామ్ విస్తరణ చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని అన్నారు. పసుపు, మిర్చి పంటకు మద్దతు ధర ప్రకటించాలని కోరారు. రైతులకు పరిహారం చెల్లించేలా విత్తన చట్టసవరణ చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. కాగా తెలంగాణ కేబినెట్ సమావేశం శనివారం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటీ అయింది. రైతుభరోసా విధివిధానాలను కేబినెట్ ఖరారు చేసింది. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు.

# ఇకపై ప్రతి సోమవారం ప్రజల నుంచి ఫిర్యాదులు

(మొదటి పేజీ తరువాయి)

నుండి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ప్రజావాణి నిర్వాహించనున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదుకు సంబంధిత ఆధారాలతో రావాలని హైడ్రా కమిషనర్ సూచించింది. మొదటగా వచ్చిన 50 మంది ఫిర్యాదుదారులకు టోకెన్స్ ఇచ్చి.. టోకెన్ ప్రకారం ఫిర్యాదులు స్వీకరిస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఇకపోతే హైదరాబాద్ మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కన్నెర్ర జేశారు. జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా అయ్యప్ప సొసైటీలోని వంద అడుగుల రోడ్డును ఆనుకొని 5 అంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్మిస్తున్నారంటూ హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో రంగనాథ్ అక్కడికి వెళ్లి పరిశీలించగా.. 684 గజాల స్థలంలో సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 5 అంతస్తుల్లో భవనం నిర్మాణంలో ఉంది. జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ అధికారులు ఇచ్చిన షోకాజు నోటీసులతో పాటు హైకోర్టు ఉత్తర్వులను పరిశీలించారు. అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధరించాక కూడా కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని హైడ్రా కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. పూర్తి వివరాలు పరిశీలించాక ఆ భవనంపై చర్యలు తీసుకుంటామని రంగనాథ్ స్పష్టం చేశారు. హైకోర్టు ఆర్డర్ ఆధారంగా గతేడాది మార్చిలో బిల్డింగ్ కొంతభాగాన్ని జీహెచ్ఎంసీ కూల్చేసింది. ఇవేవీ పట్టించుకోకుండా కొనసాగుతున్న ఈ బిల్డింగ్‌ను కూల్చేయాలని హైడ్రా నిర్ణయం తీసుకుంది.

# పెంచిన హమాలి రేట్ల జీవోను విడుదల చేయాలి

**తొర్రూరు డివిజన్, వార్తా వేదిక సూర్య, జనవరి 04:** పెరిగిన సివిల్ సప్లై హమాలీ రేట్లు జీవోను వెంటనే విడుదల చేయాలి సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ సివిల్ సప్లై గోడౌన్ కార్మికులు వేస్తున్న నాలుగవ రోజు నిర్వాదిక సమ్మె కార్మికులకు మద్దతు ఇచ్చి ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం 2024 జరిగిన ఒప్పందం సివిల్ సప్లై హమాలీ కార్మికుల రేట్లు జీవోను వెంటనే విడుదల చేయాలి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్లు పెంచుటకు అంగీకరించి జీవన విడుదల చేసి ప్రతి సంవత్సరాలకు ఒకసారి రేట్లు సవరణ చేస్తూ ప్రభుత్వం మరియు పౌరసరాపర శాఖ చిత్తశుద్ధితో హమాలీ రేట్లు పెంచడం జరుగుతుంది. ఒక ఒప్పందం కారం 1-1-2024 నుండి కొత్త రేట్లు పరిష్కరించాలి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మహమాలిరేకులు కిందకు 26 నుంచి 35 రూపాయలు పెంచాలి 350కిలో బెల్స్ ఎగుమతి దిగుమతికి రూపాయలు 200లకు పెంచాలి దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీట్ కు 800 నుంచి 1200 కు పెంచాలి.

టీఎస్ సౌకర్యం కల్పించాలి. హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి బోనస్ 6500 నుండి 10000 కు పెంచి చెల్లించాలి రిటైర్ అయిన హమాలీ కార్మికులకు ప్రైవేట్ ఫండ్



పెన్షన్స్ సౌకర్యం కల్పించాలి హమాలీ హక్కులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా నియమించాలి యూనిఫామ్ కుట్టుకూలీ 1300 నుంచి 2000 పెంచాలి గోదాంలో కార్మికుల అవసరాలను బట్టి కార్మికులకు నియమించే అధికారం కల్పించాలన్నారు కార్యక్రమంలో పల్లె సైదులు, ప్రభాకరు, బిక్షం, లింగయ్య, కుమారు, వెంకన్న, జానీ పాల్గొన్నారు.





# యంగ్ ఇండియా కె బోల్ సీజన్ 5 బ్రౌచర్ విడుదల చేసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి

### ముఖ్య అతిధిగా హాజరైన జాతీయ యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి & యంగ్ ఇండియా కె బోల్ రాష్ట్ర ఇంచార్జి నీతూ ఉషా కిరణ్.

**ఎల్ బి నగర్, వార్త వేదిక సూర్య,04జనవరి:** ఈ సందర్బంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత వారి వాయిస్ ని వినిపించడానికి యంగ్ ఇండియా కె బోల్ సీజన్ 5 కార్యక్రమం గొప్ప అవకాశం అని అన్నారు ఈ పోటీలో గెలుపొందిన వారికి యూత్ కాంగ్రెస్ స్పోక్స్ పర్సన్ గా అవకాశం కల్పించబడును. ఈ పోటీలో మూడు కేటగిరీలుగా ఉంటాయి

1) స్పీచ్
2) డిబేట్
3) రీల్స్ చేయడం

ఈ ఒక్కొక్క కేటగిరీలో గెలుపొందిన వారికి నేషనల్లో మొదటి బహుమతి క్రింద 50 వేయిలు, రెండొవ బహుమతి క్రింద 40 వేయిలు, మూడోవ బహుమతి క్రింద 25 వేయిలు మరియు మహిళలకుప్రత్యేక బహుమతి క్రింద 40 వేయిలు ఇవ్వబడునని తెలిపారు.

రాష్ట్ర స్థాయి లెవెల్ వచ్చేసరికి మొదటి బహుమతి క్రింద 10 వేయిలు, రెండవ బహుమతి క్రింద 7500 మరియు రాష్ట్రస్థాయిలో మహిళలకు ప్రత్యేక బహుమతి క్రింద 7500 రూపాయలు ఇవ్వబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే యువతి యువకులందరరు విత్ IYC ఆప్ మరియు YIKB వెబ్ సైట్ ద్వారా లాగిన్ అయి రిజిస్ట్రేషన్ చేసుకొని పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత : పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు

**భూదాన్ పోచంపల్లి జనవరి 4(వార్తా వేదిక సూర్య):** ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రవచన కిరీటి, పద్మశ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహారావు అన్నారు. శనివారం భూదాన్ పోచంపల్లి లో పాండురంగ స్వామి భజన మండలి స్వర్ణోత్సవాలు పురస్కరించుకొని ఆధ్యాత్మిక ప్రవచనల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికారం డబ్బులు వస్తే కొంతమంది ఎవరిని లెక్కచేయరని, శాశ్వతం కాదని గమనించాలని సూచించారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఆధ్యాత్మిక భావాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని మంచి మనసుతో సత్కార్యాలు చేయాలని వివరించారు.

ధర్మ సూక్ష్మాలు గమనించాలని, అతిధి సేవ చేయాలని మానవత్వంతో పరులకు సహకరించాలని , సూచించారు. మహా సహస్రావధాని గరికపాటి నరసింహారావు అమృత ప్రవచనాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. పలు గ్రామాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసి పోయింది. పోచంపల్లి పట్టణంలో ఆధ్యాత్మికత సందడి నెలకొంది. పాండురంగ స్వామి భజన మండలి సర్వోత్సవాలు పురస్కరించు కుని తెలుగు రాష్ట్రాల భక్తి భజన సంకీర్తన పోటీలను మున్సిపల్




చైర్ పర్సన్ చిట్టి పోలు విజయలక్ష్మి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్ లు ప్రారంభించారు. భజన పోటీల కార్యక్రమం అందరినీ అలరించింది. పలు ప్రాంతాల నుంచి భక్తులు భజన పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టి పో లు విజయలక్ష్మి శ్రీనివాస్ , బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, రాష్ట్ర నాయకులు కర్నాటి ధనంజయ, తడక వెంకటేష్, పోచంపల్లి బ్యాంక్ చైర్మన్



తడక రమేష్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, నాయకులు భారత పురుషోత్తం, అంకం మురళి ,భోగ స్వామి, భారత రాజేంద్రప్రసాద్, మార్కండేశ్వర దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ ,పాండురంగ భజన మండలి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చక్రాల నరసింహ, పుప్పాల నాగేష్, ప్రతినిధులు గుండు వెంకటేశం, గుత్తికొండ పెంటయ్య, ఎలగందుల సదానందం, రవీందర్, నోముల అశోక్, గుర్రం కృష్ణ, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### మాదిగ కళ మండలి మండల కమిటీ ఎన్నిక

### మాదిగలంతా తరలిరావాలి

**అడ్డగూడూర్, జనవరి4 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలో ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫిబ్రవరి7 నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమం విజయవంతం చేయుటకై మాదిగ కళామండలి మండల కమిటీ ఏర్పాటు కొరకు సూర్యాపేట మాదిగ కళ మండలి జిల్లా అధ్యక్షులు ఎర్ర అందీప్ మాదిగ తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ చిప్పలపల్లి మల్లేష్ మాదిగ వంగూరి నరేష్ మాదిగ ఇంచార్జ్ లుగా హాజరై నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను



కున్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ మంద క్రిష్ణ మాదిగ తలపెట్టిన ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై ప్రతి ఇంటినుండి మాదిగ బిడ్డ ఒక సైనికుడై తమ కళారుపాలను ప్రదర్శించుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు మండల అధ్యక్షుడిగా బాలెంల మల్లేష్ మాదిగ ఉపాధ్యక్షుడిగా మేకల తరుణ్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా మందుల నవీన్ కుమార్ మాదిగ కార్యదర్శిగా బోడ యాదగిరి కోశాధికారిగా చిప్పలపల్లి తేజ సంయుక్త కార్యదర్శిగా ఊడుగు మల్లేష్ మాదిగ మిగతా కార్యవర్గ సభ్యులకు నియామక పత్రం అందజేయడం జరిగింది బాలెంల మల్లేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎన్నుకున్న వారికి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమం విజయవంతం కోసం నా వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ అధికార ప్రతినిధి పనుమటి సతీష్ మాదిగ ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్మాదిగ ఉపాధ్యక్షులు మందుల జానీ మాదిగ సీనియర్ నాయకులు దర్శనలా సతీష్ మాదిగ ఎడ్ల వెంకటయ్య మాదిగ చిప్పలపల్లి సుధాకర్ మాదిగ బుర్రు ప్రభాకర్ మాదిగ తీగల సైదులు ఊడుగు మారయ్య తదితరులు పాల్గొన్నారు

# లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

**తొర్రూరు డివిజన్, వార్తా వేదిక సూర్య, జనవరి 04**

తొర్రూరు పట్టణములో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, స్కూల్ అధ్యాపకులు, విద్యార్థులు, కలిసి వేడుకలను జాతీయ పండుగలా జరుపుకున్నారు. స్కూల్ అభివృద్ధికి కృషి చేసిన టీచర్లకు మరియు స్టాఫ్‌కు ప్రత్యేక సత్కారాలు జరిపారు.

విద్యార్థుల సంగీత ప్రదర్శనలు, నృత్యాలు, మరియు నాటకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్కూల్ పురాతన విద్యార్థులు వారి అనుభవాలను పంచుకోవడం ద్వారా వేడుకలకు మరింత గొప్పతనం చేకూర్చారు. సిల్వర్ జూబ్లీ వేడుకల వేదికపై డాక్టర్ రాజేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని అధ్యాపకుల బృందం కేక్ కట్ చేయడం జరిగింది. విద్యార్థులు మరియు ఆహూతులు పుష్పగుచ్ఛాలతో డాక్టర్ రాజేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..




లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ తన 25 ఏళ్ల ప్రయాణంలో అనేక ప్రతిభావంతుల జీవితాలను తీర్చిదిద్దింది. ఇలాంటి స్కూల్ అభివృద్ధికి మా పూర్తి సహకారం ఉంటుంది అన్నారు..

డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..మీ అందరి ప్రేమ, ఆశీర్వాదాలు నా జీవితానికి ప్రేరణ. విద్యారంగ అభివృద్ధికి నా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుంది, అన్నారు.

ఈ వేడుకలు విద్యారంగం ప్రాముఖ్యత మరియు సేవా దృక్పథం ను మరింత విస్తృతంగా చాటిచెప్పాయి. సిల్వర్ జూబ్లీ వేడుకలు విద్యార్థుల స్ఫూర్తికి కొత్త ఊతం ఇచ్చినట్లు నిలిచాయి. డాక్టర్ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు, విద్యారంగానికి అంకితం చేయడం సమాజంలో ఆదర్శప్రాయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, పట్టణ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పాఠశాల బృందం, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వే 95 శాతం పూర్తి

### - మండల అభివృద్ధి అధికారి సంధ్య

**మొయినాబాద్ జనవరి 04( వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వం ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ధరఖాస్తు చేసుకున్న వారు ఎవరైనా మిగిలి ఉంటే మీమీ గ్రామాలలోని అధికారుల వద్ద త్వరగా పూర్తి చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి సంధ్య పేర్కొన్నారు. శనివారం గ్రామ పంచాయతీల్లో ఆమె సందర్శించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను అన్ని గ్రామాల్లో పకడ్బందీగా నిర్వహించడం జరిగిందన్నారు. మొయినాబాద్ మండలంలో 14876 ధరఖాస్తులు చేసుకోగా అందులో 14 వేలకు పైగా ధరఖాస్తుల వివరాలను తీసుకోవడం జరిగిందన్నారు. అక్కడక్కడ ఆయా గ్రామాల్లో కొందరూ లేకపోవడంతో సరైన సమాచారం ఇవ్వకపోవడంతో మిగిలిపోయాయని ఇప్పటికే మొయినాబాద్ మండలంలో 95 శాతం సర్వే పూర్తి అయిందన్నారు. అలాంటి వారు ఎవరైనా ఉంటే త్వరగా సంబంధిత అధికారులను సంప్రదించి పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా ఆన్లైన్ నమోదులో ఉండాలని ఆమె పేర్కొన్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం

**మొయినాబాద్, జనవరి 04 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ వికారాబాద్ డిగ్రీ మహిళా కళాశాలలో ఉపాధ్యాయుల కోసం ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ వికారాబాద్ మహిళా డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయురాళ్ల పూర్తికోసం ధరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు.



అందులో భాగంగా డిఎల్ కంప్యూటర్ సైన్స్, తెలుగు సబ్జెక్టులకు సంబంధించి పని చేసేందుకు ఆసక్తి గల మహిళా అభ్యర్థుల ద్వారా ధరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. ఈ దరఖాస్తులు మొయినాబాద్ మండలంలోని తోల కట్ట సమీపంలో గల వికారాబాద్ డిగ్రీ కళాశాలలో 6వ తేదీ ఉదయం 9 గంటలకు ఓర్జినల్ సర్టిఫికెట్లతో, ఫోటోలతో హాజరు కావాలని కోరారు.

# కోహెడ, బ్రాహ్మణపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఎల్‌బి నగర్,04 జనవరి,(వార్త వేదిక సూర్య):**

తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో కోహెడ, బ్రాహ్మణపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన గౌరవ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్



ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, తుర్కయాంజల్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి ఈ కార్యక్రమంలో తుర్కయాంజల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్, మల్లేష్, ధనరాజ్, సునీల్ , శివలింగం, ఐలయ్య, బాలరాజ్ మరియు నాయకులు కె వెంకట్ రెడ్డి, మల్లా రెడ్డి, గోపాల్ రెడ్డి, మునిసిపల్ అధికారులు, మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.హనుమాడ్ల రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తొర్రూరు డివిజన్, వార్తా వేదిక సూర్య, జనవరి:04:** డాక్టర్ హనుమాన్ల రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా తొర్రూర్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రత్యేక కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లో ఉన్న సీసీ కెమెరాలు మరియు నీటి సమస్యలను గతంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే




సానుకూలంగా స్పందించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని నేడు వారి మామయ్య డా రాజేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వెంటనే వీటి పరిష్కారం కోసం రూ.1 లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ చర్య ప్రజలకు సహకారం అందించడంలో గొప్ప ఉదాహరణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**

**జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రోడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలి**

**గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి**

**రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహనపై**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.

శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు.

ఆర్ & బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు.

భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు.

రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు.

రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.

మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు దొడ్డ భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు.

రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75% డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు.

రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ రోడ్డుప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు అందరూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని, సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. జిల్లా లో రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కోరారు. జిల్లాలో ప్రతిరోజు రాష్ట్ర భద్రతా మాస ఉత్సవాల మీద ప్రోగ్రామ్స్ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.. విద్యార్థులతో స్లొగన్స్, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నిర్వహించాలన్నారు. కుటుంబంలో ఎవరైనా రోడ్డు ప్రమాదంలో మరణిస్తే కుటుంబం మీద ఎలాంటి ప్రభావం చూపుతుందో అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయా లన్నారు. హెల్మెట్ ధరించి ర్యాలీలు కూడా నిర్వహించాలన్నారు. రాష్ట్ర భద్రత మాసోత్సవాల పోస్టర్‌ను విడుదల చేయడం జరిగింది.

ఈ సమావేశంలో జిల్లా ట్రాఫిక్ డి సీపీ మల్లారెడ్డి, జడ్పీ సీఈఓ శోభా రాణి,ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సాయి కృష్ణా, జిల్లా రోడ్లు భవనాల శాఖ అధికారి బాల ప్రసాద్,జిల్లా విద్యా అధికారి సత్య నారాయణ, రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి

**లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి : విధివిధానాలు ప్రకటించాలి**



యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య): భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని, అందుకు అన్ని సంఘాలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని శనివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, బి.ఎస్.పి మాజీ రాష్ట్ర కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏశాల అశోక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అబ్బగాని వెంకటేష్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జయరాములు, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, ఐలు జిల్లా కోశాధికారి బొడ్డు కిషన్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వారు పిలుపునిచ్చారు.

భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 100 రోజులు పని పొందిన కుటుంబాల ఆధార కార్డు, పట్టాదారు పాస్ బుక్ ఆధారంగా రూ.12 వేల పథకానికి ఎంపిక చేయబోతున్నట్టుగా వార్తలోస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. లబ్ధి దారులను కుదించేందుకు కుట్ర జరుగుతుందన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే విధివిధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు కలిగిన వారితోపాటు వలస కార్మికులను, కూలి పని చేసుకుని బతికే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కొత్తగా జాబ్ కార్డులిచ్చి పనిదినాలు కల్పించాలని కోరిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇలాంటి పరిస్థితులలో జాబ్ కార్డు పేరుతో ఆన్లైన్ పేరుతో 12 వేల రూపాయల పథకాన్ని కుదించి లబ్ధిదారులను తగ్గించాలని చూస్తున్నారని అన్నారు. ఇలాంటి విధానాలు ప్రభుత్వం విరమించుకొని గ్రామ గ్రామాన భూమిలేని పేదలను గుర్తించాలని, ఐదు పది గుంటలు భూమి ఉన్న పేదలను కూడా ఈ పథకానికి అర్హులుగా తీసుకోవాలని, ప్రభుత్వము ఎకరం లోపు భూమి ఇచ్చి ఆ భూమిలో పంట పండడానికి అవకాశం లేకుంటే వారికికూడా 12 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 12 వేల రూపాయల సాధన కోసం రానున్న కాలంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తీసుకోవు పోరాటాల్లో అందరం ముందు ఉంటామని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం భువనగిరి మండల కార్యదర్శి బొల్లెపల్లి కిషన్, నాయకులు కళ్లెం లక్ష్మీ నరసయ్య, పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సంస్థాగత మహిళా సాధికారతకు

# మీరు చూపిన మార్గమే మాకు ఆదర్శం..



**మీ బాటలోనే మా పయనం: ప్రొఫెసర్ బత్తిని భార్గవి అర్జున్ గౌడ్**

గుండాల, జనవరి4 (వార్త వేదిక సూర్య): గుండాల మహిళ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధ్యాపకురాలుగా నన్ను గుర్తించి నాకు అవార్డు అందించిన ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు. యాదాద్రి జిల్లా సుద్దాల గ్రామానికి చెందిన అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బత్తిని అర్జున్ భార్గవి గౌడ్ కి ప్రభుత్వం నిర్వహించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధ్యాపకురాలుగా అగ్రి కల్చర్ అగ్రికల్చర్ యూనివర్సిటీకి సేవలందించినందుకు గాను ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసిన ఉద్యమకారిణి స్త్రీ విద్యాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి మొట్టమొదటి మహిళా పాఠశాల నెలకొల్పి ఎనలేని కృషి చేసిన సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సుద్దాల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బత్తిని నర్సమ్మ ఐలయ్య గౌడ్ కోడలు అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బత్తిని అర్జున్ భార్గవి గౌడ్ ఉత్తమ అధ్యాపకురాలుగా ఎన్నికైన సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రముఖులు సహ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

సమసమాజ స్థాపనకు సావిత్రి బాయి ఆదర్శనీయం.రవీంద్ర భారతిలో అట్టడుగు వర్గాల మహిళలకు చదువుతో చైతన్య నింపాలనే సదుద్దేశ్యంతో సమసమాజ స్థాపనకు కృషి చేసిన సావిత్రి బాయి పూలే పోరాటం ఆదర్శనీయమని బత్తిని భార్గవి అర్జున్ అవార్డ్ గ్రహీత కొనియాడారు.సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం సుద్దాల గ్రామం నుండి జ్యోతిరావు పూలే అనంతరం అవార్డ్ గ్రహీత కు భార్గవి కి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేస్తానని ప్రొఫెసర్ బత్తిని అర్జున్ భార్గవి గౌడ్ మాట్లాడుతూ సంతోషం వ్యక్తం చేశారు.






## స్వయం సహాయక సంఘాలకు

# 10 కోట్ల మెగా రుణ సదుపాయం

యాదాద్రి భువనగిరి బ్యూరో,జనవరి4 (వార్త వేదిక సూర్య): మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయము , బీబీనగర్ మండలము నందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బీబీనగర్, పోచంపల్లి , రామన్నపేట , భువనగిరి శాఖ ల ఆధ్వర్యములో “ స్వయం సహాయక సంఘాలకు మెగా రుణ మేళా కార్యక్రమము ఏర్పాటు చేసినారు. 69 స్వయం సహాయక సంఘాలకు 10 కోట్ల రూపాయలు ఋణములు మంజూరి చేయడము జరిగింది. ప్రమాదము లో మరణించిన టి.జ్యోతి యొక్క కుమారుడు టి.పార్దుకి ఇన్సూరెన్స్ 20 లక్షల చేక్ రూపాయలు అందజేసినారు. ఇట్టి కార్యక్రమమునకు శ్రీ జాటోతు హుస్సేన్ నాయక్, జాతీయ యస్.టి కమీషన్ మెంబర్ గారు ముఖ్య అతిదిగా హాజరయినారు. శ్రీ కె.గంగాధర్ అడిషనల్ కలెక్టర్ గారు, శ్రీ.టి. నాగిరెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి గారు , శ్రీ వై.శ్రీనివాసులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారు. శ్రీ జితేంద్ర శర్మ డి.జి.యం గారు, వివేక్ జస్వాల్ డి.జి.యం గారు, సంజీబ్ కుమార్ సాహూ ఆర్.యం గారు స్టేట్ బ్యాంక ఆఫ్ ఇండియా బ్యాంక్ సిబ్బంది, మరియు స్వయం సహాయక సంఘముల ప్రతినిధులు హాజరు అయినారు.

# టీఎస్ యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణ

ఆత్మకూర్( ఏం)జనవరి4 (వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ ఆవిష్కరణ ఆత్మకూర్(యం) మండల కేంద్రంలో మండల విద్యాధికారి కె. మహాదేవరెడ్డి ఆవి ష్కరించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టిస్ యూటిఫ్ ముందు వుందని జిల్లా కార్య దర్శి కొనతం శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల



అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు అరూరు ఎల్లయ్య , దొడ్డి రవి మండల ఉపాధ్యక్షులు వెలిమినేటి సోమయ్య , కోశాధికారి గడ్డమీది శ్రీను సీనియర్ నాయకులు మిర్యాల దామోదర్, కట్టా రమేష్ దడిపెల్లి వెంకన్న సంధ్యా రాణి, అశ్విని, శిరీష తదితరులు పాల్గొన్నారు.



## ప్యానల్ లాయర్స్, పారా లీగల్

# వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమం

యాదాద్రి భువనగిరి బ్యూరో,జనవరి4 (వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వారి సూచనల మేరకు రెండు రోజుల పిల్లల స్నేహ పూర్వక న్యాయ సేవల పథకంపై యూనిట్ సభ్యులకు రెండు రోజుల శిక్షణ కార్యాక్రమాన్ని ఈరోజుతో ముగించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత, ప్రధాన



సీనియర్ సివిల్ జడ్జి యం. ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్యాంసుందర్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి శంకర్ జ్యూవెనిల్ చట్టాలు, ఆస్థి హక్కులు, కార్మిక చట్టాలు, భూసేకరణ చట్టాలు, బాల్య వివాహల నిషేధం అంశాలపై శిక్షణ అందించారు.

కార్యక్రమంలో చీఫ్ న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్. జైపాల్, సహాయ న్యాయ సహాయ న్యాయవాదులు ఎన్. రాజశేఖర్, జి.నాగరాజు, ప్రకాశ్ రెడ్డిలు కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లుగా గుర్తింపబడిన అభ్యర్థులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183







## యూరియా అధిక ధరకు
# అమ్మితే కఠిన చర్యలు

**- యాదగిరి గుట్ట ఏ డి ఏ శాంతి నిర్మల**

**మోటకొండూరు,జనవరి4 (వార్త వేదిక సూర్య):**
రైతులకు యూరియా పర్టిలైజర్ దుకాణాల డీలర్లు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఏడి ఏ శాంతి నిర్మల అన్నారు. ఆమె శనివారం మండల వ్యవసాయ అధికారిని రమాదేవితో కలిసి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెంలో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఫర్టిలైజర్ యజమానులు రైతులకు ఎంఆర్పి ధరలకు అందజేయాలని సూచించారు. యూరియాను ఎక్కువ ధరలకు అమ్మితే షాపులను సీజ్ చేసి లైసెన్స్‌లను రద్దు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కోర్టు సముదాయ భవనం మొదట ప్రతిపాదించిన స్థలంలోనే నిర్మించాలని తహసిల్దార్‌కు వినతి

**రామన్నపేట, జనవరి 4(వార్తా వేదిక సూర్య):**
రామన్నపేటకు మంజూరైన సీనియర్ సివిల్ అదనపు కోర్టును మొదట ప్రతిపాదించిన కొమ్మాయిగూడం దారిలోనే నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. కొమ్మాయిగూడెం, రామన్నపేట ప్రాంత ప్రజలతో కలసి



స్థానిక తహసిల్దార్ లాల్ బహుదూర్ కు వినతిపత్రం అందించి అనంతరం మాట్లాడుతూ మొదట రెవెన్యూ శాఖ కొమ్మయిగూడెం రహదారిలో ఐదు ఎకరాల భూమి కేటాయించి కోర్టుకు ప్రతిపాదించారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు ఎండి రెహాన్,సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి నగేష్, నాయకులు గొరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు,సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, ఎర్ర రవీందర్, పొట్ల చెరువు నాగయ్య,గౌడ సంఘం అధ్య క్షులు ఎర్ర వెంకటేశం, టిఆర్ఎస్ నాయకులు బాలగొని నరసింహ,గుండు లింగయ్య, వీరమల్ల ముత్తయ్య,ఎర్ర సత్తయ్య, గోపగోని శంకరయ్య,గోపగోని భాస్కర్, శానగొండ రాము,గుణగంటి మల్లేశం,జల్లెల మల్లేశం, మచ్చ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంధుల అక్షర శిల్పి
# నేడు లూయిస్ బ్రెయిలీ జయంతి

**గుండాల, జనవరి4 (వార్త వేదిక సూర్య):**
గుండాల మండలం వెల్మజాల గ్రామంలో అందులు చదవడానికి రాయడానికి లిపిని రూపొందించిన బ్రేయిల్ పితామహుడు లూయిస్ బ్రేయిల్ జన్మదినాన్ని ప్రతి సంవత్సరం జనవరి 4 న ప్రపంచం బ్రేయిల్ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది కావునా లూయీ బ్రెయిలీ జయంతి సందర్భంగా వెల్మజాలలో అంధులు ఉత్సాహంగా పాల్గొ



న్నారు. ఈ సందర్భంగా సింగారం రమేష్ మాట్లాడుతూ అంధులు తమకు వైకల్యం ఉందని నిరాశ చెందకుండా, ఆత్మవిశ్వాసంతో అన్నింటా రాణించాలని చెప్పారు. బ్రెయిలీ రూపొందించిన లిపి నేడు అనేక మందికి వరంగా మారిందన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రాణిస్తూ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తున్న వారు భవిష్యత్‌లో మరింతగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా హెల్పింగ్ సొసైటీ అధ్యక్షులు సింగారం రమేష్ వేల్మజాల గ్రామ వికలాంగుల అధ్యక్షులు సంగి వెంకటేయ్య సోషల్ మీడియా అధ్యక్షులు కచ్చిగాళ్ల మధు గురుకు ప్రమోద్ బాలపెంటెయ్య సత్తాయ్య బాలరాజు బాలయ్య బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో 9వ రాష్ట్ర యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు

**కాకినాడకు బయలుదేరిన 9వ రాష్ట్ర మహాసభ పతాక జాతాకు చౌటుప్పల్‌లో ఘన స్వాగతం పలికిన టిఎస్‌యుటిఎఫ్ యాదాద్రిభువనగిరి జిల్లా శ్రేణులు**

**చౌటుప్పల్, జనవరి4 (వార్త వేదిక సూర్య):**
ఈ సందర్భంగా TSUTF రాష్ట్ర అధ్యక్షులు చావ. రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన అశాస్త్రియమైన NEP-2020లో మతభావనలు





తీవ్ర స్థాయిలో ఉన్నాయని,కాషాయి కారణను చొప్పించారని ఈ పరిణామం భారత్ పెడరల్ వ్యవస్థకు విఘాతం కల్గిస్తుందని, దీనిలో శాస్త్రీయ ఆలోచన, ప్రశ్నించేతత్త్వం లేదని, విద్యను వ్యాపారం, కార్పొరేటీకరనను పెద్ద పీటవేసే విధంగా ఉందని, నాణ్యమైన కూలిలను తయారు చేసేవిధంగా జాతీయ విద్యా విధానం -2020 ఉన్నందున దాన్ని సమూలంగా రద్దు చేయాలనీ కోరారు. అదే విధంగా సిపిఎస్ యుపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ, ఉపాధ్యాయుల సమస్యల పరిస్కారం కోసం మార్చిలో జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మెజారితో గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. పై కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కర్ల యాదయ్య,జిల్లా కోశాధికారి ముత్యాల, జిల్లా కార్యదర్శి మమత గారు, వెంకట్ రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి గారు, ప్రజా సంఘాల నాయకులు గోశిక కరుణాకర్, బూర్గు కృష్ణారెడ్డి, బత్తుల శంకరయ్య, ఎండి రఫీ, కయూమ్ పాషా, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే శ్రీనివాస్,ఎస్ పరమేశం, ప్రభాకర్, మల్లారెడ్డి, అనిత, బిక్షపతి, విశ్రాంత ఉపాధ్యాయులు అంజయ్య, నాగభూషణం , సత్తయ్య , బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే రాష్ట్ర స్థాయి మహిళా ప్రతిభా పురస్కారాన్ని ప్రొఫెసర్ బత్తిని భార్గవి అర్జున్ గౌడ్ అందుకున్న సందర్భంగా శుభాకాంక్షలు

**ప్రొఫెసర్ బత్తిని భార్గవి అర్జున్ గౌడ్ కి సావిత్రిబాయి అవార్డ్ గ్రహీత రావడం హర్షణయం**

**సుద్దాల కాంగ్రెస్ పార్టీ మాజీ కో ఆప్షన్ నెంబర్ దంతురి మల్లయ్య గౌడ్.**

**గుండాల, జనవరి4 (వార్త వేదిక సూర్య):**
శనివారం సావిత్రి బాయి పూలే పోరాటం అవార్డ్ ఆదర్శనీయమని ఈ సందర్భంగా మాజీ కో ఆప్షన్ మాట్లాడుతూ బత్తిని భార్గవి అర్జున్ అవార్డ్ గ్రహీత సావిత్రి బాయి పూలే జయంతి శుక్రవారం సుద్దాల గ్రామం నుండి జ్యోతిరావు పూలే అనంతరం అవార్డ్ గ్రహీత సుద్దాల వాసి అవ్వడం చాలా సంతోషం అని అన్నారు. సుద్దాల ముద్దుబిడ్డ, అవార్డ్ గ్రహిత అవార్డు ప్రకటించడం పట్ల మాజి కో ఆప్షన్ హర్షం వ్యక్తం చేశారు.



బత్తిని భార్గవి అర్జున్‌కి అభినందనలు తెలిపారు. తన శక్తి సామర్థ్యాలను ప్రస్థానం ఎందరికో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. భార్గవికి మరెన్నో శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

మొట్టమొదటి మహిళా పాఠశాల నెలకొల్పి ఎనలేని కృషి చేసిన సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రకటించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సుద్దాల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బత్తిని నర్సమ్మ ఐలయ్య గౌడ్ కోడలు అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బత్తిని అర్జున్ భార్గవి గౌడ్ ఉత్తమ అధ్యాపకురాలుగా ఎన్నికైన సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రముఖులు సహ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తూ జ్యోతిరావు పూలే అనంతరం అవార్డ్ గ్రహీతకు భార్గవికి శాలువ కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# హైదరాబాద్‌లో జరిగే బీసీ సభను విజయవంతం చేయాలి

**రాజ్యాధికారమే లక్ష్యంగా సాగుదాం : తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుద్ధుల సునీత**



**ఆలేరు,జనవరి4 (వార్త వేదిక సూర్య):** తీన్మార్ మల్లన్న ఆశించిన బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రజలను చైతన్యం చేస్తూ, నూతన రాజకీయల్లో క్రియ కీలకంగా పని చేస్తున్నట్లు తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుద్ధుల సునీత తెలిపారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బీసీ వాదాన్ని బలోపేతం చేసే దిశగా జిల్లా కమిటీ సభ్యులు పనిచేస్తారని అన్నారు జిల్లా రాజకీయాల్లో టీం కీలకంగా పనిచేస్తున్నట్లు తెలిపారు రానున్న రోజులలో, తీన్మార్‌మల్లన్న ఆశించిన విధంగా అగ్రవర్ణాల ఆధి పత్యం నుండి బహుజనుల రాజ్యాన్ని నిర్మూలించేలా ,బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా జిల్లా టీం సభ్యులు పనిచేస్తున్నట్లు స్పష్టంగా తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి, ఎస్సి, ఎస్టీలు అధికారాన్ని సాధించేలా పార్టీలకు అతీతంగా బీసీ నినాదంతో ముందుకు రావాలని కోరారు. రానున్న ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచనలో ఉన్నవారు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్లు , మేయర్ ఎన్నికల్లో, పోటీ, చేయదలచిన వారు, పార్టీలకు సంబంధం లేకుండా, ఆదివారం హైదరాబాదులోని ఘట్కేసర్ సమీపంలో జెకె కన్వెన్షన్‌లో నిర్వహించనున్న బీసీ పొలిటికల్ మూమెంట్ సమావేశానికి రావాలని పిలుపునిచ్చారు.

# పారిశుద్ధ్య కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**- కలెక్టర్ ఎం.హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్త వేదిక సూర్య):**
పరిశుభ్రత, పారిశుధ్యం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.

శనివారం రోజు పారిశుద్ధ్యం పనుల పై కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.జిల్లా లోని ప్రతి గ్రామములో పారిశుద్ధ్యం పనులు పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. రోడ్లకు ఇరువైపుల గల పిచ్చిమొక్కలు లేకుండా చూడాలన్నారు..ప్రతి ఇంటి నుండి తడి చెత్త , పొడి చెత్త సేకరించి,వచ్చిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించలన్నారు . డంపింగ్ యార్డ్ లో చెత్త తయారిపై దృష్టి సాధించాలని తెలిపారు.

డంపింగ్ యార్డ్‌ల ద్వారా చెత్త రీసైక్లింగ్, డిస్పోస్ చేయడంపై పలు సూచన చేశారు.డంపింగ్ యార్డ్ ల ద్వారా



సాధ్యమైనంత ఎక్కువ వర్మి కంపోస్ట్‌ను తయారీకి కృషి చేయాలి అన్నారు. 100%, సెగ్రిగేషన్ షెడ్ లను ఉపయోగలోకి తీసుకుని రావాలని తెలిపారు.సెగ్రిగేషన్ షెడ్ ల ముందు కానీ, వేరే కాళీ ప్రదేశాలలో కానీ చెత్త వేసి తగలపెట్టరాదు.డంపింగ్ యార్డ్ ల వల్ల త్రాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. పరిశుభ్రమైన త్రాగునీరు సరఫరా కోసం ట్యాంకులో క్లోరినేషన్ చేపట్టాలన్నారు.

మురికి నీటి కాల్వలు శుభ్రం చేయుట మొదలగు కార్యక్రమములు ఖచ్చితంగా నిర్వహించవలెనని మరియు గ్రామములో గల పల్లె ప్రకృతి వనము, బృహత్ పల్లె ప్రకృతి వనము, అవెన్యూ ప్లాంటేషన్, కమ్యూనిటి ప్లాంటేషన్, నర్సరీ, వైకుంఠ దామము, మొదలగు ప్రదేశములలో చేయవలసిన పనులుపూర్తి స్తాయిలో నిర్వహించాలన్నారు. గ్రామ పంచాయితీ సెక్రటరీ, మండల పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు.







# శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయ కమిటీ చైర్మన్‌గా మల్లారెడ్డి

**శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌గా మల్కాజిగిరి బాబు**

**పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన చైర్మన్ లను, పాలకవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

**చౌటుప్పల్, జనవరి4 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ గా చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా మల్కాజిగిరి బాబు తో పాటు రెండు దేవాలయాల పాలకవర్గం సభ్యులచేత శనివారం రాత్రి శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో దేవాలయ ధర్మాదాయ శాఖ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం కు చైర్మన్ తో పాటు మరో 13 మంది డైరెక్టర్లుగా, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయముకు చైర్మన్ తో పాటు మరో నలుగురు డైరెక్టర్లుగా ప్రమాణం చేశారు. నూతన చైర్మన్ లను, పాలకవర్గం సభ్యులను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అభినందిస్తూ శాలువాలు కప్పి సన్మానించారు.

దేవాలయం అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో పాటు చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్ తదితర నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

**అమ్మవారికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు**

చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో శనివారం రాత్రి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చక స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయాల నూతన చైర్మన్లు, పాలకవర్గం సభ్యులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**నల్లగొండ టౌన్, జనవరి 4(వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హైదరాబాద్‌లో శనివారం మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులపై,పలు సమ స్యలపై ఎమ్మెల్యే వేముల వీరేశం సీఎంతో చర్చించగా, ఆయన సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరామ్‌ను అభినందించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి




**నల్లగొండ టౌన్, జనవరి 4(వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు,ఈ విద్యా సంవత్సరం రాష్ట్రము నుండీ నేషనల్ జ్యూరీ కి ఎంపికైన ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం శనివారం శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డిని వారి క్యాంప్ ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ వారు తనకు అందించిన నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా వారి పుస్తకమును అందించి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా పని చేయాలనీ సూచిం చారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం ను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.

## టీయుటీఫ్ డైరీ ఆవిష్కరణ

**నల్లగొండ టౌన్, జనవరి 4(వార్తా వేదిక సూర్య):**

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీ యు టీ ఫ్) రాష్ట్ర ధైనందిని (డైరీ) ఆవిష్కరణ ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు బొమ్మ మహేష్




కుమార్ చేతుల మీదుగా సచివాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్ వి), ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న(ఎల్ వి), రాష్ట్ర పూర్వ అధ్యక్షులు జంగిటి కైలాసం, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నల్ల శోభా రాణి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సయ్యద్ రూహీ, హైదరాబాద్ గౌరవ అధ్యక్షురాలు యర్రంశెట్టి స్నేహ, హైదరాబాద్ అధ్యక్షులు ఎనగందుల శ్రీనివాస్, హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి వెంకటేశ్వరావు, మేకల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్బంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, సర్వ శిక్ష అభియాన్ మరియు 317 బాధితుల సమస్యల పరిష్కారం కొరకు మాన్యశ్రీ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి మెమోరాండం అందజేసారు.

## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ టౌన్, జనవరి 4(వార్తా వేదిక సూర్య):**

నకిరేకల్ మండలం నోముల గ్రామ మాజీ సర్పంచ్ కుంచం సోమయ్య మాతృమూర్తి కుంచం వెంకమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను



పరామర్శించారు..అనంతరం కేతేపల్లి మండలం కాసానగోడు గ్రామానికి చెందిన దయాకర్ మాతృమూర్తి ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గుంతలు పూడ్చాలి సీపీఎం

**నల్లగొండ టౌన్, జనవరి 4(వార్తా వేదిక సూర్య):** నల్గొండ పట్టణంలో పలు వార్డుల లో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాల్లో ఏర్పడుతున్న గుంతలు వెంటనే పూడ్చి ప్రమాదాలు జరగకుండా ప్రజలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం అన్నారు.



శనివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా ఆరోగ్యశాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ.. నల్గొండ పట్టణంలో శివారు ప్రాంతాలైన 3,5,6,8,9,18,19, 21,25, వార్డుల లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు జరుగుతున్నవి. పైప్ లైన్ వేసిన తరువాత పోసిన మట్టి కృంగిపోవడం గుంతలు పడుతున్నవి, భూమికి ఎత్తుగా మాన్యువల్స్ కట్టడం వలన దాని చుట్టూ గుంతలు పడి ప్రమాదాలు జరుగుచున్నవి. బైకులు కింద పడడం అనేకమందికి కాళ్లు చేతులు విరగడం జరుగుతున్నది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మానం కోసం పైప్ లైన్ వేసిన వెంటనే మట్టి పూడ్చడం, మాన్యువల్స్ కట్టిన దగ్గర దానికి సమానంగా మట్టి పోయడం చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కొన్ని చోట్ల నాణ్యత లేక మాన్యువల్ లు కూలి పోతున్న ఘటనలు కూడా ఉన్నవి. గతంలో నిర్మించిన యు జి డి కి ఇంటికి లింక్ కలపడం కోసం తీసిన గుంతలు వెంటనే పూడ్చడానికి చర్యలు చేపట్టాలని కోరారు. అధికారులు వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించి నాణ్యత ప్రమాణాలను కాంట్రాక్టర్లు పాటించే విధంగా, నిర్మాణం పూర్తి కాగానే వెంటనే గుంతలు పూర్చి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, కోట్ల అశోక్ రెడ్డి ,అవుట రవీందర్, కందుల అశోక్, గాదె నర్సింహ, ఊట్కూరు మధుసూదన్ రెడ్డి,అద్దంకి నర్సింహ, గంజి నాగరాజు, కందుల ఝాన్సీ, నారగొని యాదగిరి, వేముల వెంకన్న, మందడి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి : సీపీఎం

**నల్లగొండ టౌన్, జనవరి 4(వార్తా వేదిక సూర్య):** నల్గొండ పట్టణంలో లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు స్వాధీన పరచాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం దొడ్డి కొమరయ్య భవన్లో లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. సిపిఎం ఆధ్వర్యంలో పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అనేక ఆందోళన పోరాటాలు చేసిన సందర్భంలో గత టీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి నల్గొండ పట్టణంలో 552 ఇండ్లు నిర్మించారని అన్నారు. వాటిని పేదలకు పంచడం కోసం దరఖాస్తులు స్వీకరించగా సుమారు పదకొండు వేల దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఎంక్వయిరీ చేసి 3,000 మందిని అర్హులుగా అధికారులు నిర్ణయించి లాటరీ ద్వారా వీడియో కెమెరాలలో ముందు 552 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని అన్నారు. వారికి వెంటనే స్వాధీన పరచాలని సిపిఎం కలెక్టర్ కు తాసిల్దార్ కు వినతి పత్రాలు ఇవ్వగా, కలెక్టర్ జనవరి 15 నాటికి పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించడం జరిగిందని గుర్తు చేశారు. లాటరీ ద్వారా ఎంపికైన వారికి మాత్రమే ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అన్నారు.

లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనా కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ మాట్లాడుతూ.. లాటరీ ద్వారా ఎంపికైన వారికి ప్రభుత్వం స్వాధీన పరచాలని డిమాండ్ చేస్తూ దశలవారీగా జనవరి 6 నుండి 10 వరకు పెదగడియారం సెంటర్లో రిలే నిరాహార దీక్షలు చేస్తామని 15 నుండి 25 వరకు వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి లబ్ధిదారులను ఏకం చేస్తామని తెలిపారు. జనవరి 26 నాటికి ప్రభుత్వం లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు స్వాధీనం పరచకపోతే 29న విస్తృత సమావేశం నిర్వహించి, ఫిబ్రవరి మొదటి వారంలో లబ్ధిదారులతో ఆక్రమించడానికి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ గంజి నాగరాజు కోట్ల అశోక్ రెడ్డి అద్దంకి నరసింహ ఊట్కూరి మధుసూదన్ రెడ్డి సీత వెంకటయ్య లబ్ధిదారులు ఎస్కే లతీఫ్ బిక్షపతి శ్రీనివాస్ సుజాత, ఎండి సుల్తాన్ పిచ్చమ్మ రజిని జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి మంత్రులకు ట్విట్టర్‌లో పోస్టులు

**నల్లగొండ టౌన్, జనవరి 4(వార్తా వేదిక సూర్య):** సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవదిక సమ్మె శనివారం నాటికి 26వ రోజుకు కొనసాగింది. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్ర ముఖ్యమంత్రికి వివిధ మంత్రులకు ట్విట్టర్ వేదికగా సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మోలుగూరి కృష్ణ బొమ్మగాని రాజు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్ష హొదాలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలని లేని పక్షంలో తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని కోరారు. నిన్నటి రోజున మీడియా ముఖంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయడం కుదరదు అని ముఖ్యమంత్రి మాట్లాడటం బాధాకరమని, మాట ఇచ్చి ఇలా మాట్లాడటం తీవ్రంగా ఖండిస్తున్నామని, అన్నారు, రెగ్యులర్ చేయటం సాధ్యం కానప్పుడు తక్షణమే పే స్కేల్ ఇవ్వాలని, విద్యార్థుల యొక్క శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.దీక్షకు మద్దతుగా హై కోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ , ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి వస్కుల మట్టయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శోభన్ బాబు హాజరై సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి.సావిత్రి, కోశాధికారి పుష్పలత, సాయిలు, ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు, ఇటికాల రమేష్, ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాటవెంకట్,జి వెంకటే శ్వర్లు, ధారవెంకన్న, శ్రీనివాస్, వి.రమేష్, వసంత, సుజాత, సింగం జానకి నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, పరమేశ్,నాగభూషణం చారి, రహీం, పాండు నాయక్, జానయ్యా, చంద్రమౌళి, యాదయ్య పాల్గొన్నారు.









## కేసీఆర్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నేతలు

**నల్లగొండ టౌన్, జనవరి 4(వార్తా వేదిక సూర్య):** ఉమ్మడి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నేతలు...తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో.. శనివారం మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేసారు.

ఈ కార్యక్రమంలో...శాసనమండలి సభ్యులు ఎం సి కోటిరెడ్డి, నల్లగొండ యాదాద్రి జడ్పీల మాజీ చైర్మన్లు.. బండా నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి,రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగ యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యులు, రమావత్ రవీంద్ర కుమార్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,గాదరి కిషోర్ కుమార్ నల్లమోతు భాస్కరరావు, బూడిద బిక్షమయ్య గౌడ్, కంచర్ల భూపాల్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, చింతల వెంకటేశ్వర్ రెడ్డి .... పాల్వాయి స్రవంతి,నంద్యాల దయాకర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కౌన్సిలర్ మారగొని గణేష్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి నాయకులు మెరుగు గోపి తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## పోటీ పరీక్షల్లో ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు ప్రశాంసా పత్రాలు అందజేత

**చౌటుప్పల్, జనవరి4 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర సోషల్ ఫోరం, గాంధీ గ్లోబల్ ట్రస్ట్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ నిర్వహించిన జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరవ పరీక్ష పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన పోటీ పరీక్షలలో త్రినిటీ విద్యార్థులు సాధించిన స్థాయిలను బట్టి ప్రథమ స్థానంలో ఏ.మనోజ్, ద్వితీయ స్థాయిలో జి.వివేకాదిత్య, ఆర్. ఆదిత్య, తృతీయ స్థాయిలో కె. అక్షర, వై.భవ్యశ్రీ, ఎస్ లాస్య శ్రీ, కె. ప్రణీత్, ఎన్. పూర్ణచంద్రా లను జ్ఞాపికలు ప్రశంసా పత్రాలను అందించి ఇదే విధంగా అన్ని



సబ్జెక్టుల్లో ప్రతిభ చూపి, భవిష్యత్తులో సివిల్స్, గ్రూప్ పరీక్షలకు పదవ తరగతి విద్యార్థులను ఈ పరీక్ష యొక్క ముఖ్య ఉద్దేశం అని గాంధీ గ్లోబల్ ట్రస్ట్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ కం ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జీని మంజుల గారు, చైర్మన్ కె వి బి కృష్ణారావు గారు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, జనవరి4 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల పురపాలక సంఘం 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ- భాస్కర్ ముద్రించిన 2025 నూతన సంవత్సర కాలమానిని (క్యాలెండర్)ను మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తమ కరకమలంలచే శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు మంచిగా పండాలని నియోజకవర్గంలోని ప్రజలు మద్యపానానికి దూరంగా ఉండాలని గ్రామాలలో మద్యం బెల్ట్ షాపులు మూసివేసే విధంగా ప్రజలలో చైతన్యం తేవాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.



ఈ కార్యక్రమంలో చౌటుప్పల పురపాలక సంఘం 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ సత్యదేవా సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్తా గురుస్వామి నాయకులు కాసోజు లింగాచారి గుర్రం వెంకటేశం కాసోజు గోవర్ధనచారి సుక్క సుదర్శన్ ఓర్సు రాజు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బెటాలియన్ పోలీస్ బుర్ర నరేష్ గౌడ్‌కి ఘన సన్మానం

**గుండాల, జనవరి4 (వార్త వేదిక సూర్య):** శనివారం సుద్దాల గ్రామంలో భక్తాంజనేయ స్వామి దేవాలయ కమిటీ భక్తబృందం బుర్ర నరేష్ పోలీస్ బెటాలియన్‌కి సన్మాన కార్యక్రమం నిర్వహించార. సుద్దాల గ్రామ శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయ కమిటీ ద్వారా హనుమాన్ భక్తులు జై గౌడ్ యాదాద్రి జిల్లా నాయకులు బత్తిని మహేష్ గౌడ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుద్దాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి




పథంలో నడిపిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ప్రతి మొదటి శనివారం హనుమాన్ చాలీసా పారాయణం తో పాటు అనేక భక్తి కార్యక్రమాలు భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆలయ అభివృద్ధికి మరియు సనాతన ధర్మ ప్రచారానికై అహర్నిశలు కృషి చేస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు పురోహిత బ్రహ్మ అవార్డు గ్రహీత స్వర్ణ కంకణ అవార్డు గ్రహీత సుద్దాల గ్రామవాసి సరబోజు వెంకటేశ్వర ఆచార్యులు అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సురబోజు వెంకటేశ్వర్ల చారి ఆదిత్య చారి ఏల లింగం బత్తినీ రాజు గూడా నరసింహ కొత్తపల్లి కృష్ణమూర్తి గడ్డమీది మహోదయ పరుశరాములు శ్రీను కొండల్ రెడ్డి యమగాని ఐలయ్య రమేష్,నర్సయ్య గౌడ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## తపాలాశాఖలో చిరుద్యోగి మహమ్మద్ అల్తాఫ్ హుస్సేన్ సేవలు చిరస్మరణీయం

### - సంగారెడ్డి సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీర్ డి.శ్రీనివాస్

**చౌటుప్పల్, జనవరి4 (వార్త వేదిక సూర్య):**
తపాలా శాఖలో గత 42 సంవత్సరాలుగా సోమక్కపేట్ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా మహమ్మద్ అల్తాఫ్ హుస్సేన్ అందించిన సేవలు చిరస్మరణీయమని సంగారెడ్డి సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీర్ డి. శ్రీనివాస్ కొనియాడారు. శనివారం నాడు సోమక్కపేట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మహమ్మద్ అల్తాఫ్ హుస్సేన్ పదవీ విరమణ వీడ్కోలు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఓ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల పైన బ్రాంచ్ పోస్ట్మాస్టర్ గా, పోస్ట్ మ్యాన్ గా ప్రస్తుతం 8 గ్రామ పంచాయతీలు, 16 తండాల గ్రామాల ప్రజలకు ఉత్తరాల బట్వాడా చేసి అల్తాఫ్ హుస్సేన్ ప్రజలకు అందించిన తపాలా సేవలు అమోఘమని అభినందించారు.

గత కొంతకాలంగా ఆరోగ్యం సహకరించకపోయిన తన కుమారుని (ఆసిఫ్) సహాయంతో ఆసరా పింఛన్లు, కూలీల వేతనాలు చెల్లింపులు, ఉత్తరాల బట్వాడా నిరంతరంగా చేయడం గమనార్వమని నొక్కి చెప్పారు.

ప్రజల్లో పోస్టల్ డిపార్ట్మెంట్ పట్ల ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన కుమారుని సహాయంతో రిటైర్మెంట్ వరకు విధులు నిర్వహించడం విశేషమని పేర్కొన్నారు. తపాలా శాఖలో పని చేసి ఈ రోజు పదవి విరమణ పొందు తున్న సందర్భంగా తపాలా శాఖ చిరుద్యోగి మహమ్మద్ అల్తాఫ్ హుస్సేన్ శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడవాలని సంగారెడ్డి సబ్ డివిజన్ ఏం వో శ్రీనివాస్ ఆకాంక్షించారు.

ప్రతి ఉద్యోగి ఎప్పుడో ఒకప్పుడు పదవీ విరమణ పొందడం సహజమని సబ్ పోస్ట్ మాస్టర్ అవినాష్ అన్నారు. బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా మహమ్మద్ అల్తాఫ్ హుస్సేన్ తపాలా శాఖకు ప్రజలకు అందించిన సేవలు మరువరానివని ఆయన కొనియాడారు.

ఈ సందర్భంగా సిరిపురం సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని వివిధ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లకు చెందిన బ్రాంచ్ పోస్టాస్టర్లు, ఏబీపీపిఎం లు పదవీ విరమణ పొందుతున్న మహమ్మద్ అల్తాఫ్ హుస్సేన్‌ను శాలువాతో సన్మానించి బహుమతులను అందజేసి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్‌మాస్టర్ అవినాష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు బన్యా, చలపతి, అమృతయ్య, షఫీ, అంజమ్మ, ఆకాష్, ఏబిపి ఏంలు మహేందర్, అంజ్యా, శ్రీకాంత్ , ఫేరోజ్, శోభ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రజాపాలన ప్రభుత్వం విఫలమైంది

### - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు

**చౌటుప్పల్, జనవరి4 (వార్త వేదిక సూర్య):**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా కాలయాపన చేస్తుం దని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డిమాండ్ చేశారు.. శనివారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని కందాల రంగారెడ్డి భవనంలో ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ సమావేశం మండల కమిటీ మధు అధ్యక్షతన నిర్వ హించడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా గాని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉన్నది రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా కాలయాపన చేస్తుం దని అదేవిధంగా మండలానికి ఇంటిగ్రేషన్ పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు దాని ఊసు ఎత్తడం లేదు అదే విధంగా పెండింగ్లో ఉన్నటువంటి 8300 కోట్లు పెండింగ్లో




ఉన్నాయి విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందని, చౌటుప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కలగానే మిగిలిపోయిందని, అదేవిధంగా గురుకులాల్లో ప్రభుత్వ హాస్టల్లో రోజుకో ఫుడ్ పాయిజన్ జరుగుతున్నా గాని ప్రభుత్వం చూసి చూడనట్లు వివరిస్తున్నారు పేరుకే కాస్మోటిక్ చార్జీలు పెంచినమని చెప్పుకుంటారా ప్రభుత్వం ఆచరణ చూసుకుంటే ఎక్కడ కూడా అమలయ్యే పరిస్థితి లేదు, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని,రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని రద్దుచేసి అసెంబ్లీలో తీర్మానం చేయాలని, అసెంబ్లీ సమావేశంలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించాలని , ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, 20 రోజులుగా ధర్నాలు చేస్తున్న సమగ్ర విద్య ఉద్యోగుల సమస్యలను త్వరగా పరిష్కరించి, విద్యార్థులకు చదువుకు ఆటంకం కలగకుండా చూడాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు, చౌటుప్పల్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయబోతే జిల్లా మంత్రిగారి అయినటువంటి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అడ్డుకుంటామని హెచ్చరించడం జరుగుతుంది, ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యానంగా ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్,మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు మధు, మనోజ్, ప్రకాష్,శ్రవణ్,వరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26,000గా నిర్ణయించాలి: సిఐటియు

**నల్లగొండ టౌన్, (వార్తా వేదిక సూర్య):**
మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ద్వారా కార్మికులందరికీ కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నల్గొండ పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎండి సలీం డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ




మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నలగొండ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా వివిధ మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ద్వారా కార్మికులు అతి తక్కువ వేతనాలకు పనిచేస్తున్నారని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, రెండవ పిఆర్సి లో చివరి గ్రేడ్ వేతనం 26000 ఉండే విధంగా నిర్ణయించి, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవా లని కోరారు. ఆలోపు ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్టుగా 21,000 తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి చదువు మరియు వృత్తి నైపుణ్యతను గుర్తించి జవాన్లుగా, డ్రైవర్లుగా, శానిటరీ ఇన్స్పెక్టర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల వయసు పైబడిన అనారోగ్యానికి గురైన చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పిస్తూ 2020లో సర్క్యులర్ ఇచ్చిన ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్మికులను నియమించుకోవాలి, కొత్తగా నియమించుకున్న విలిన పంచాయతీలో కార్మికులకు పాత కార్మికులతో సమానంగా 16600 వేతనం చెల్లించాలని, ఆదివారాలు పండుగలు సందర్భంగా అందరికీ సెలవులు వర్తించే విధంగా సెలవులు ఇవ్వాలని మున్సిపల్ కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యతనిచ్చి డబల్ బెడ్రూమ్ ఇల్లు ఇల్లు స్థలాలు కేటాయించాలని పెరుగుతున్న పట్టణ విస్తరణ కనుగుణంగా కొత్త సిబ్బంది నియమించాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, సిఐటియు నాయకులు కోట్ల అశోక్ రెడ్డి, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నలగొండ పట్టణ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, కోశాధి కారి పాలడుగు వెంకటేశం, జీడిమెట్ల నరసింహ, కత్తుల కృష్ణవేణి ,దాసరి లక్ష్మమ్మ, దర్శనం ఎల్లమ్మ, ఈశ్వరమ్మ, కత్తుల పద్మ, మాచర్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు ఎమ్మెల్యేను సన్మానిస్తున్న బొబ్బిళ్ళ మురళి

**చౌటుప్పల్, జనవరి4 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామానికి శ్రీశ్రీ ఆందోళన మైసమ్మ ఆలయం పాలకవర్గం స్వీకారం కార్యక్రమానికి శనివారం విచ్చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు సుర్వి నరసింహ, గుర్రం వెంకటేశ్వర్లు నాయకులు పాల్గొన్నారు.

## సినాయి ప్రార్థన మందిరంలో నూతన సంవత్సర సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

**నల్లగొండ టౌన్, జనవరి 4(వార్తా వేదిక సూర్య):** ఎల్లారెడ్డిగూడెంలోని సినాయి ప్రార్థన మందిరంలో నార్కట్ పల్లి పాస్టర్ ఫెలోషిప్ కమిటీ సేవకుల మీటింగ్ నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేశం క్షేమం కోసం రాష్ట్రాల కోసం ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పాస్టర్ జాన్ బాబు,పాస్టర్ మోజెస్,పాస్టర్ ఏసుదాస్, పాస్టర్ అబ్రహం పాస్టర్ సుధాకర్, పాస్టర్ సైదులు పాల్, పాస్టర్.జర్జి,పాస్టర్.డేవిడ్, పాస్టర్ స్టీఫెన్. పాస్టర్. యాకోబు. వాక్య ప్రసంగికులు. పాస్టర్ పరమ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# మహేష్‌తో రావిపూడి మరో మూవీ

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు.. ఇప్పుడు దర్శకధీరుడు రాజమౌళితో చేస్తున్న సినిమా కోసం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో ఇటీవల పూజా కార్యక్రమాలు జరగ్గా.. త్వరలో రెగ్యులర్ షూటింగ్ మొదలు కానున్నట్లు తెలుస్తోంది. అందుకు గాను జక్కన్న ఏర్పాట్లను పూర్తి చేసే పనిలో ఉన్నారు. అయితే సూపర్‌స్టార్ మహేష్‌బాబు 29కి విజయేంద్రప్రసాద్ కథ అందించగా.. ఎం ఎం కీరవాణి బాణీలు కడుతున్నారు. హీరోయిన్‌గా గ్లోబల్



స్టార్ ప్రియాంక చోప్రాను.. విలన్‌గా పృథ్వీరాజ్ సుకుమారన్ ను ఫిక్స్ చేసినట్లు కొద్దిరోజులుగా టాక్ వినిపిస్తోంది. ఇండియాతో పాటు కెన్యాలో షూటింగ్ జరపనున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. ప్రపంచాన్ని చుట్టేసే ఓ సాహస ప్రయా ణంగా, అటవీ నేపథ్యంలో సాగే కథతో సినిమా తెరకెక్కి స్తున్నట్లు.. రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం. రీసెంట్‌గా గేమ్ ఛేంజర్ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో హీరో రామ్ చరణ్ చెప్పినట్లు.. 2026లో సూపర్‌స్టార్ మహేష్‌బాబు 29 ఫస్ట్ పార్ట్ రిలీజ్ అయ్యే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. అయితే రాజమౌళితో మహేష్ మూవీ స్టార్ట్ అయ్యే లోపు.. ఆయన అనిల్ రావిపూడితో ఓ సినిమా చేస్తే బాగుండేదని ఆ మధ్య అనేక మంది ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. జక్కన్న ప్రాజెక్ట్ కంప్లీట్ అవ్వడానికి టైమ్ పడుతుంది.. దానికి తోడు రావిపూడి స్పీడ్‌గా సినిమా పూర్తి చేస్తారు.. అందుకే అలా జరిగి ఉంటే బాగుండేదని అనుకున్నారు. ఇప్పుడు ఆ విషయంపై అనిల్ రావిపూడి స్పందించారు. మహేష్‌తో రాజ మౌళి మూవీ ఉండడమే కరెక్ట్ అని, మధ్యలో తనతో పని చేయడం కరెక్ట్ కాదన్నట్లు తెలిపారు. మహేష్ చాలా క్లారిటీగా ఉన్నారని తెలిపారు. ఆయనతో ఈ మధ్య రెండు మూడు యాడ్స్ చేశానని.. కొంతకాలం జర్నీ చేశానని చెప్పారు. "మహేష్ ఒకటి ఫిక్స్ అయ్యారంటే అది నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది. మైండ్ బ్లాక్ సాంగ్ అందుకు ఎగ్జాంపుల్.. అప్పటి వరకు మహేష్ అంతలా డ్యాన్స్ చేయలేదు. ఆ సినిమాకు సాంగ్ కంపోజ్ అయిన వెంటనే.. బ్రదర్ ఈ సాంగ్ నా కోసమే అని చెప్పారు.. చేస్తా అని ఫిక్స్ అయ్యారు.. చేసేశారు. గుంటూరు కారం అయితే వేరే లెవెల్" అని తెలిపారు.

# మరీ టూ మచ్ స్టెప్పులు నాయనా?

నందమూరి బాలకృష్ణ నటించిన 'డాకు మహారాజ్' సినిమా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్స్ లో భాగంగా ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. రీసెంట్ గా విడుదల చేసిన "దబిడి దిబిడి" సాంగ్ యూట్యూబ్ లో 11 మిలియన్లకు పైగా వ్యూస్‌తో ట్రెండింగ్‌లో కొనసాగుతోంది. అదే సమయంలో ఈ పాటలో స్టెప్పులపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ నడుస్తోంది. 'దబిడి దిబిడి' పాటను బాలయ్య, ఊర్వశీ రౌతేలాల మీద చిత్రీకరించారు దర్శకుడు బాబీ. ఇదొక మాస్ డ్యాన్స్ నంబర్. దీనికి శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశాడు. ఇంతకముందు ఎప్పుడూ బాలకృష్ణ చేయని మాస్ స్టెప్పులను కంపోజ్ చేసే ప్రయత్నం చేశాడు. అయితే ఈ డ్యాన్స్ మీద నెటిజన్ల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఆయన గతంలో కొరియోగ్రఫీ చేసిన 'మా మా మహేష్', 'భూమ్ బద్దల్' పాటల్లోని డ్యాన్స్ మూవ్స్ ను రిపీట్ చేశాడని ట్రోల్ చేస్తున్నారు. శేఖర్ మాస్టర్ సెల్యులాయిడ్ అంటూ అన్ని పాటలను మిక్స్ చేసి పోస్టులు పెడుతున్నారు. ముఖ్యంగా 'దబిడి దిబిడి' పాటలో ఊర్వశి బ్యాక్ మీద బాలయ్యచేతులతో దరువు వేయడం, నాభి కింద చేయి పెట్టి డ్రెస్ లాగడం వంటి స్టెప్పుల మీద తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. బాలకృష్ణ లాంటి సీనియర్ హీరో, ఒక నియోజకవర్గానికి ఎమ్మెల్యే నటించిన పాటకు అలాంటి కొరియోగ్రఫీ చేయడం ఏంటని శేఖర్



ను విమర్శిస్తున్నారు. మాస్ స్టెప్పుల పేరుతో వల్గారిటీ కనిపించేలా డ్యాన్స్ కంపోజ్ చేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. నిజానికి 'మిస్టర్ బచ్చన్' సినిమాలో సితార్ పాటకు, 'పుష్ప 2'లో పీలింగ్స్ సాంగ్‌కు కూడా శేఖర్ ఇలాంటి స్టెప్పులనే కొరియోగ్రఫీ చేసాడు. హీరోయిన్ బొడ్డు కింద చెయ్యి పెట్టి చీర లేదా డ్రెస్సును లాగే స్టెప్పును హీరోలతో వేయించాడు. ఇప్పుడు 'దబిడి దిబిడి' పాటలోనూ సేమ్ డ్యాన్స్ మూమెంట్స్ పెట్టాడు. సితార్ సాంగ్‌లో మాదిరిగా హీరోయిన్ నడుము మీద తబలా వాయించే స్టెప్పును కూడా రిపీట్ చేసాడు. ఇవే ఇప్పుడు ట్రోల్ చెయ్యడానికి నెటిజన్లకు అవకాశం కల్పించాయి. శేఖర్ ప్రస్తుతం టాలీవుడ్ టాప్ కొరియోగ్రాఫర్స్‌లో ఒకరుగా రాణిస్తున్నారు. మహేశ్ బాబు లాంటి సూపర్ స్టార్‌తో 'గుంటూరు కారం' సినిమాలో మాస్ స్టెప్పులు వేయించి అందరి ప్రశం సలు అందుకున్నారు. అయితే మిస్టర్ బచ్చన్, డాకు మహారాజ్ చిత్రాల్లో డ్యాన్స్ మూవ్స్ విషయంలో విమ ర్శలు ఎదుర్కొన్నాడు. ఇవి మరీ టూ మచ్ ఉన్నాయని, వల్గర్ ఫీలింగ్ కలి గించేలా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# విజయ్ సేతుపతి రిలీజ్ చేసిన 'కోర' టీజర్

యాక్షన్ జానర్, పీరియాడిక్ డ్రామాతో వస్తున్న చిత్రాలకు ఇప్పుడు పాన్ ఇండియా వైడ్‌గా ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఇలాంటి తరుణంలోనే కన్నడ



నుంచి మరో యాక్షన్ మూవీ రాబోతోంది. ఒరాటశ్రీ దర్శకత్వంలో సునామీ కిట్టి హీరోగా 'కోర' అనే చిత్రం తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో చరిష్మా, పి.మూర్తి ప్రధాన పాత్రలను పోషించారు. శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్, రత్నమ్మ మూవీస్ బ్యానర్ల మీద డా.ఎ.బి.నందిని, ఎ.ఎన్.బాలాజీ, పి.మూర్తి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇది వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, గ్లింప్స్ కోర మీద అంచనాలు పెంచేశాయి. తాజాగా మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఈ మూవీ టీజర్‌ను సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేస్తూ టీంకు అభినందనలు తెలిపారు. ఇక కోర టీజర్ చూస్తే రోమాలు నిక్కబొడుచుకోవాల్సిందే.
హై ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌లతో సరైన పాన్ ఇండియన్ మూవీలా కోర తెరకెక్కింది. టీజర్‌లో చూపించిన విజువల్స్, కెమెరా వర్క్, ఆర్ఆర్, యాక్షన్ సీక్వెన్స్ మాస్ ఆడియెన్స్‌కు ఐ ఫీస్ట్‌లా ఉంటుంది. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్లు ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి సెల్వం మాతప్పన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తుండగా.. బిఆర్ హేమంత్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# ఎప్పుడూ వార్తల్లో ఉండాలి

పదేళ్ల క్రితం సినిమా ఇండస్ట్రీలో మలయాళ మూవీ 'ప్రేమమ్'తో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్. ఈ పదేళ్ల కాలంలో మలయాళం, తెలుగు, కన్నడం, తమిళ్ భాషల్లో సినిమాలు చేసి అన్ని సౌత్ భాషల్లోనూ అభిమానులను సొంతం చేసుకున్నారు. ఉంగరాల జుట్టుతో వావ్ అనిపించే అందం ఈ అమ్మడి సొంతం. నటనతోనూ ఈ అమ్మడు మెప్పించిన విషయం తెల్సిందే. టాలీవుడ్‌లో యంగ్ హీరోలకి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా పేరు దక్కించుకున్న ఈ అమ్మడు గత కొంత కాలంగా లేడీ ఓరియంటెడ్ సినిమాలను చేస్తూ మంచి పేరు సొంతం చేసుకుంటూ ఉంది. ఆకట్టుకునే అందం, పాత్రల ఎంపిక విషయంలో కాస్త తెలివి చూపించడం ద్వారా పదేళ్లు అయినా ఇండస్ట్రీలో వరుస సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు సోషల్ మీడియాలో భారీ



ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. దాదాపుగా 16 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందాల ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. కానీ ఆ ఫోటోల్లో ఎక్కువ శాతం ఇష్టం లేకుండానే తీయించుకున్న ఫోటోలుగా చెప్పుకొచ్చింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ తనకు ఫోటో షూట్స్ అంటే ఇష్టం ఉండదని చెప్పుకొచ్చింది. సినిమా ప్రమోషన్స్ కోసం ఇంటర్వ్యూలు అంటూ కెమెరా ముందు కూర్చోబెడతారు. అప్పుడు చాలా ఇబ్బందిగా ఉంటుంది. పదే పదే అవే ప్రశ్నలతో చాలా సార్లు చిరాకు తెప్పించిన సందర్భాలు ఉన్నాయి అంది. హీరోయిన్స్ అన్నప్పుడు అందాల ఆరబోత ఫోటో షూట్స్‌తో సోషల్ మీడియాలో కన్నుల విందు చేయాల్సి ఉంటుంది. అంతే కాకుండా ఎప్పుడూ వార్తల్లో ఉండాలి అంటే ఏదో ఒక మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆ రెండు అంటే తనకు చిరాకు అంటూ చెప్పడం విడ్డూరంగా ఉంది. ఆమెకు ఆ రెండు అంటే చాలా చిరాకు అయినా సినిమాల ప్రమోషన్స్ కోసం ఇంటర్వ్యూలు ఇవ్వడం, ఫోటో షూట్స్ ఇవ్వడం రెగ్యులర్‌గా చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె తన మనసులో మాట బయట పెట్టడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ముందు ముందు ఆమెను ఇంటర్వ్యూలు చేసే వారు కాస్త ఆలోచించాల్సి ఉంటుంది.

# 'సంక్రాంతికి వస్తున్నాం' నా జీవితంలో జరిగిన అద్భుతం- భీమ్స్ సిసిరోలియో

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్ లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పాటలు సెన్సేషనల్ హిట్ గా నిలిచి సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. జనవరి 14న 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసి రోలియో విలేకరుల సమావేశంలో 'సంక్రాంతికి వస్తున్నాం' విశేషాల్ని పంచుకున్నారు.



**ఈ ప్రాజెక్ట్ ఎలా స్టార్ట్ అయ్యింది ? మీరు ప్రాజెక్ట్ లోకి ఎలా ఎంట్రీ ఇచ్చారు ? ఈ జర్నీ గురించి చెప్పండి?**

ముందుగా తెలుగు ప్రేక్షకులుకు ధన్యవాదాలు. అనిల్ రావిపూడి 'పటాస్' సినిమాకి పని చేసే అవకాశం వచ్చింది. కానీ అప్పుడు కుదరలేదు. ఫైనల్ గా13 ఏళ్ల తర్వాత మళ్ళీ అనిల్ గారితో కలిసి పనిచేసే అవకాశం వచ్చింది. ఈ అవకాశం ఇచ్చిన అనిల్ కి ధన్యవాదాలు. దిల్ రాజు ప్రొడక్షన్ లో బలగం సినిమా చేశాను. సంగీత దర్శకుడిగా దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వచ్చింది. ఇప్పుడు మళ్ళీ దిల్ రాజు ప్రొడక్షన్ లో వెంకటేష్ అనిల్ తో కలిసి పని చేసే అవకాశం వచ్చింది. ఇదంతా పాటకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. పాట ద్వారా మీ అందరికీ చేరువైనందుకు ఆనందంగా వుంది.

ధమాక, మ్యాడ్, బలగం, రజాకార్, టిల్లు స్క్వేర్ .. ఇలా వరుస హిట్స్ తర్వాత నాకు వచ్చిన గొప్ప అవకాశం సంక్రాంతికి వస్తున్నాం. అనిల్ గారితో కలసి పని చేయడం సందడిగా సంతోషంగా వుంటుంది. ఆయన దగ్గర నుంచి చాలా విషయాలు తెలుసుకున్నాను. ఈ సినిమా పాటలు ప్రతి ఇంట్లో, ప్రతి పల్లెలో వినిపిస్తున్నాయంటే.. అనిల్‌కి సాహిత్యం, సంగీతంపై వున్న అభిరుచి దీనికి కారణం.

వెంకటేష్ సినిమాకి పని చేయడం దేవుని దయగా భావిస్తున్నాను. ఈ సినిమాలో బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్ స్వయంగా వెంకటేష్ ఆయనంతట ఆయనే వచ్చి పాడటం కూడా దేవుని దయగా భావిస్తున్నాను. అదో కలలా అనిపించింది. సంగీత దర్శకుడిగా ఇది నాకో ఎచీవ్మెంట్. వెంకటేష్ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. నా జీవితంలో ఓ అద్భుతం జరిగింది. ఆ అద్భుతం పేరు సంక్రాంతికి వస్తున్నాం.

ఈ సినిమాలో గోదారి గట్టు సాంగ్ రమణ గోగుల పాడటం, ఆ పాట ఇప్పుడు ట్రెండింగ్ లో ఉంటూ 70 మిలియన్ వ్యూస్ క్రాస్ చేయడం ఆనందంగా వుంది. రమణ గోగుల నా పాట పాడతానని ఒప్పుకోవడం చాలా లక్కీగా భావించాను. మధుప్రియ కూడా అద్భుతంగా పాడారు. ఈ పాట ప్రతి ఇంట్లో వినిపించడం ఆనందంగా వుంది. అలాగే నేను పాడిన మీను సాంగ్ 17 మిలియన్ వ్యూస్ తో ట్రెండింగ్ లో వుంది. అలాగే వెంకటేష్ గారు పాడిన బ్లాక్ బస్టర్ సాంగ్ వైరల్ హిట్ కావడం చాలా ఆనందంగా వుంది.

ఈ సినిమా రీరికార్డింగ్ చేశాను. బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్ ఎలా అయితే వుందో ఒక బ్లాక్ బస్టర్ సినిమాని తెలుగు ప్రేక్షకులు చూడబోతున్నారనే నమ్మకం వుంది. పాటలని ప్రేక్షకులు ఇంత గొప్పగా స్వీకరించిన విధానం బట్టి ఈ సినిమా ఉన్నతి ప్రగతి కనిపిస్తోంది. ఈ సినిమా చేయడం గర్వంగా వుంది.




# శంకర్‌తో పని చేయడాన్ని ఎంతో ఎంజాయ్ చేశాను : రామ్ చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. రీసెంట్‌గా రిలీజ్ చేసిన ట్రైలర్‌కు విశేషమైన స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ముంబైలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. రామ్ చరణ్ మాట్లాడుతూ.. 'శంకర్ తో సినిమా చేయడం నా అదృష్టం. ఆర్ఆర్ఆర్ టైంలో ఉన్నప్పుడే దిల్ రాజు నాకు శంకర్ సినిమా గురించి చెప్పారు. శంకర్ కథ చెబుతారు వినండి అని దిల్ రాజు అన్నారు. నేను వెంటనే షాక్ అయ్యాను. శంకర్ చెప్పిన కథ అద్భుతంగా అనిపించింది. ఆయన ప్రతీ విషయంలో ఎంతో పర్టిక్యులర్‌గా ఉంటారు. ప్రతీ దాన్ని ఎంతో పర్ఫెక్ట్‌గా చేయాలని చూస్తుంటారు. రాజమౌళి, శంకర్ ఇద్దరూ కూడా టాస్క్ మాస్టర్లే. సెట్‌లోకి నేను వచ్చినప్పుడు నన్ను కాకుండా నా హెయిర్‌ను చూశారు. ఆయన అనుకున్న దాని కంటే ఓ ఐదు శాతం తగ్గింది. అంత తీక్షణంగా ఆయన ప్రతీ ఒక్క విషయాన్ని పరిశీలిస్తుంటారు. ఆయనతో పని చేయడాన్ని నేను ఎంతగానో ఎంజాయ్ చేశాను. ఈ చిత్రంలో ఎస్ జే సూర్య అద్భుతంగా నటించారు. కియారాతో నేను చేసిన డ్యాన్సులు, పాటలు అందరినీ అలరిస్తాయి. మేం డల్లాస్‌లో చేసిన ఈవెంట్‌కు అంత రెస్పాన్స్ వస్తుందని అనుకోలేదు. డల్లాస్‌లో మాకు అపరమితమైన ప్రేమ లభించింది. గేమ్ చేంజర్ సినిమా జనవరి 10న రాబోతోంది. అందరికీ నచ్చేలా ఈ చిత్రం ఉంటుంది' అని అన్నారు.

# రాజమౌళి అయితే ఎవరికి గొప్ప?

మహేష్ బాబు, రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా పూజా కార్యక్రమాలు ఇటీవలే ప్రైవేట్‌గా పూర్తి చేశారు. ఎటువంటి మీడియా సమాచారం లేకుండా.. ఏహడావిడి లేకుండా మొదలుపెట్టారు. మీడియాకు ఆ వీడియోస్ ఎక్కడా కూడా రాకుండా జక్కన్న చాలా జాగ్రత్త పడ్డారనే చెప్పాలి. దాదాపు షూటింగ్ అంతా కూడా ఇలానే చాలా సీక్రెట్‌గా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఫారెస్ట్ అడ్వెంచర్ గ్లోబల్ ట్రొట్టింగ్ సినిమాగా వస్తున్న ఈ సినిమాలో కథానాయిక ఎంపిక ఇంకా ఫైనల్ అవ్వలేదు. కానీ మీడియా మాత్రం ప్రియాంక చోప్రా ఫిక్స్ అని ఒకటే హడావిడి చేస్తున్నారు. రాజమౌళి సినిమా గురించి ఏదైనా వార్త వేసినా చాలు అది వెంటనే వైరల్ అవుతుంది. అందుకే జక్కన్న సినిమా అంటే చాలు మీడియా అంతా అలర్ట్‌గా ఉంటుంది. మహేష్ 29 సినిమాలో ముందు హాలీవుడ్ హీరోయిన్ నే తీసుకోవాలని అనుకున్నారు కానీ మధ్యలో ఏమైందో ఏమో కానీ ప్రియాంకా చోప్రా డిస్కషన్స్ లోకి వచ్చింది. రాజమౌళి ఆలోచన ఏంటన్నది తెలియదు కానీ ఎస్.ఎస్.ఎం.బి 29 సినిమా హీరోయిన్ గా ప్రియాంక చోప్రాని కన్ఫర్మ్ చేస్తున్నారు. బాలీవుడ్ నుంచి హాలీవుడ్ ప్రమోట్ అయ్యాక మళ్లీ తిరిగి ఇండియన్ సినిమాల వైపు చూడలేదు ప్రియాంకా చోప్రా. కానీ ఆమెను తీసుకు రావాలనే ప్రయత్నాలైతే ఎప్పటి నుంచో జరుగుతున్నాయి. రాజమౌళి అండ్ టీం ఈ విషయాన్ని ఎప్పుడు కన్ఫర్మ్ చేస్తారన్నది చూడాలి. ఐతే ఒకవేళ రాజమౌళి ఆమెకు ఆఫర్ ఇస్తే మాత్రం కాదనే ఛాన్స్ లేదు. ఎలాగు మన దగ్గర పీసీ క్రేజ్ ఏంటో తెలిసిందే. అదే కాకుండా రాజమౌళి ఆర్.ఆర్.ఆర్ ఇంటర్నేషనల్ లెవెల్ లో ఇంపాక్ట్ చూపించింది. అందుకే మహేష్ సినిమాకు ఆఫర్ వస్తే మాత్రం కాదనే ఛాన్స్ అయితే లేదు. ఐతే ప్రియాంక చోప్రా దాకా రాజమౌళి వెళ్లాడో లేదో తెలియదు కానీ మహేష్ సినిమాలో ఆమె ఫిక్స్ అన్నట్టుగా మీడియా ఒకటే హంగామా చేస్తుంది. పీసీ సినిమాలో ఉంటే అటు గ్లామర్ పరంగా ఇటు యాక్టింగ్ పరంగా అదిరిపోతుంది.ద



ఆమె ఏం చేసినా సంథింగ్ స్పెషల్ అన్నట్టే ఆడియన్స్ ఫిక్స్ అయ్యారు. ఇక ఈ విషయం పక్కనపెడితే... ఎంత రాజమౌళి పాన్ ఇండియా డైరెక్టర్ ఆఫర్ ఇస్తే మాత్రం తిరిగి తెలుగు సినిమా చేయడానికి ఆమె ఒప్పుకుంటుందా అన్న వాదనలు కూడా మరో పక్క వినబడుతున్నాయి. రాజమౌళి అయితే ఇక్కడ ఎవరి క్రేజ్ వాళ్ళకే ఉంది. ప్రియాంకకి మాత్రం క్రేజ్ ఏమీ తక్కువ కాదు కదా... సడెన్‌గా హాలీవుడ్ మూవీస్‌లో నటించి అమాంతం క్రేజ్ సంపాదించేసింది పీసీ.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**